నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
సోమవారం 17 జులై 2023

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా కలెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ఆ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆదివారం హనుమకొండ లోని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా న్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇలా త్రిపాఠి ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఇలా త్రిపాఠికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిజేసి అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని, ఉద్యోగ విధుల నిర్వహణలో ప్రజల మెప్పు పొందాలని జిల్లాను అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్లాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాలతో మంత్రి కొద్దిసేపు జిల్లాలోని సమస్యలపై చర్చించారు.

బీఆర్ఎస్‌లో ఉద్యమకారుల ధూం ధాం..

నిన్న పరకాలలో, నేడు మానుకోటలో.. తప్పుకోవాలి.. శంకర్‌నాయక్‌కు ఉద్యమకారుల డిమాండ్ తెర వెనుక 'తక్కళ్లపల్లి'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అధికార బీఆర్ఎస్‌లో అగ్గి రాజుకుంది. ఇప్పటి వరకు అంతా ప్రశాంతంగా ఉన్న పార్టీలో ఉద్యమకారులు మళ్లీ ఉద్యమజ్వాలలు రగిలిస్తున్నారు. నిన్న పరకాల, నేడు మహబూబాబాద్‌లో, రేపు మరెక్కడో..? ఉద్యమకారులు గళం విప్పడం పార్టీకి ఇబ్బందికరంగా పరిణమించింది. ఉద్యమకారులకే పార్టీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



మహబూబాబాద్ నియోజకవర్గం(ఎస్టీ) నెల్లికుదురు మండలంలోని మదనతుర్తి క్రాస్‌రోడ్డు లోని మామిడితోటలో ఆదివారం మధ్యాహ్నం ఉద్యమకారులు సమావేశం నిర్వహించారు. సుమారు 200మంది నాయకులు, కార్యకర్తలు హాజరు కావడం గమనార్హం. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పార్టీ టికెట్ అడుగొద్దని, రెండుసార్లు గెలిపించామని, సీఎంగా కేసీఆర్ వుండాలని, ఇక్కడ మాత్రం ఉద్యమ నేతకే పార్టీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మళ్లీ శంకర్‌నాయక్‌కు టికెట్ ఇస్తే 'నోటా'కు ఓటేస్తామని పార్టీ నాయకత్వాన్ని హెచ్చరించడం గమనార్హం. ఉద్యమకారులు బహిరంగంగానే సమావేశాలు పెట్టి మరీ డిమాండ్ చేస్తుండడం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వానికి తలనొప్పిగా పరిణమించింది. నియోజకవర్గంలో జరుగుతున్న ఉద్యమ కారుల సమావేశాల వెనుక ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఉన్నట్లు ప్రచారం. ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు, ఎమ్మెల్సీ రవీందర్‌రావు మధ్య రాజకీయంగా విభేదాలున్నాయి. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తాజా నిరసనలు పార్టీలో చర్చకు దారితీశాయి. పరకాలలో పెద్ద ఎత్తున ఉద్యమకారులు సమావేశాలు పెట్టి ఉద్యమ నేతకే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేసిన విషయం విదితమే. తాజాగా ఇదే డిమాండ్‌తో మహబూబాబాద్ నియోజకవర్గంలోనూ ఉద్యమకారులు సమావేశాలు పెట్టడం గమనార్హం. నెల్లికుదురు మండలంలో సమావేశం నిర్వహించిన ఉద్యమకారులు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వద్దు, కొత్త అభ్యర్థే ముద్దు అని పెద్ద పెట్టున నినా దాలు చేస్తూ హెచ్చరికలు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఉద్యమ కారుల సమావేశంలో మునుగలవీడు మాజీ సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు, నెల్లికుదురు వైస్ ఎంపిపి జెల్ల వెంకటేశ్, శ్రీరామగిరి గంజి శ్రీనివాస్, తొర్రూరు మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ జిలకర యాలాద్రి తదితరులు పాల్గొన్నారు. ఉద్యమకారులు పార్టీ టికెట్ శంకర్‌నాయక్‌కు ఇవ్వద్దని తీర్మానం చేయడం గమనార్హం.

అడ్డుకునేందుకు ఎమ్మెల్యే వర్గం విఫలయత్నం



నెల్లికుదురు మండలంలోని మామిడితోటలో ఉద్యమకారులు సమావేశం పెట్టినట్లు తెలియగానే ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అనుచరులు జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరామగిరి సొసైటీ ఛైర్మన్ గుండా వెంకన్న, తొర్రూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ విజయ్ యాదవ్‌ల నాయకత్వంలో వంద మంది మదనతుర్తి క్రాస్‌రోడ్డుకు చేరుకొని ఉద్యమకారుల సమావేశాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈవిషయం తెలియగానే పోలీసులు రంగ ప్రవేశం చేసి అందరినీ అక్కడి నుండి పంపించి వేశారు.

ఎమ్మెల్యే వ్యతిరేకుల పనేనా ?

మహబూబాబాద్ నియోజకవర్గం నుండి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తోపాటు ఎంపి మాలోత్ కవిత పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు అటు మంత్రి సత్యవతి రాథోడ్‌తో, ఇటు ఎంపి కవితతోపాటు ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావులతో విభేదాలున్నాయి. ఈ విభేధాల నేపథ్యంలోనే ఉద్యమకారుల సమావేశాలు జరగడం చర్చకు దారితీసింది. ఉద్యమకారుల సమావేశాల వెనుక ఎమ్మెల్యే వ్యతిరేకులున్నారన్న చర్చ జరుగుతుంది. ఇందులోనూ ప్రధానంగా ఎమ్మెల్సీ రవీందర్‌రావు పేరు ప్రధానంగా వినిపిస్తుండడం గమనార్హం. ఎమ్మెల్యేకు, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీలతో తీవ్ర విభేధాలుండడం ఈ పరిస్థితికి దారితీసిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇదిలావుంటే ఈ పరిణామాల వెనుక ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది.

నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలకు పాలకులే కారణం

సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-మట్టెవాడ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత పాలన వల్ల నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని పేద ప్రజలు కొనలేక పస్తులు ఉండాల్సిన పరిస్థితులు దాపురించాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల అన్నారు. ఖిలా వరంగల్ ఏరియా కమిటీ సమావేశం ఆదివారం ఎసిరెడ్డినగర్ రఘునాథ్ భవన్‌లో బలదాసు దుర్గయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. కూరగాయల రేట్లు అందుబాటులో లేకుండా పోయాయని చెప్పారు. ఉద్యోగాల కల్పనను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొస్తే పోరాటాలు చేస్తే వాటిని వెనక్కి తీసుకుందని అన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా కుదించి వేసిందన్నారు. రాష్ట్రాల హక్కులు కాలరాస్తూ నియంతృత్వంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీల రాష్ట్రాల్లో కుట్రలతో కుయుక్తులతో అక్కడ ప్రభుత్వాలను కూల్చివేయడానికి ప్రయత్నిస్తుందని చెప్పారు. మొన్నటి వరకు రామాలయం, పాకిస్తాన్ పేరుతో హిందూ ముస్లిం పేరుతో రాజకీయాలు చేసి భావోద్వేగాలను రెచ్చగొట్టిందన్నారు. ఇప్పుడు పౌరస్మృతిని తెరపైకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి రాజకీయాలు చేసే బీజేపీని ప్రజలు తిరస్కరించి తగినవిధంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ ఖిలావరంగల్ ఏరియా నాయకులు నాగపురి వెంకటేశ్వర్లు, గై ఎల్లయ్య, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేదల పొట్టకొడుతున్న ప్రభుత్వాలు

ఐద్వా హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ

నవతెలంగాణ-హన్మకొండ



పెంచిన కూరగాయల ధరలు, గ్యాస్ ధరల మూలంగా పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రోజు ఒక పూటకు కూడా కూరలతో తినలేని పరిస్థితి దాపురించిందని ఐద్వా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు ఆర్ జయశ్రీ అన్నారు. ఆదివారం హన్మకొండ వెస్ట్ మండల సభ్యురాలు ఉమా అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జయశ్రీ హాజరై మాట్లాడారు. రెక్కాడితే గానీ డొక్కాడని ప్రజలు దేశ వ్యాప్తంగా నూటికి 80శాతం పేద ప్రజలే ఉన్నారని అన్నారు. పెరిగిన ధరల మూలంగా మూడు పూటలు తినటానికి నోచుకోని పరిస్థితి ఉందన్నారు. పేదల పొట్టగొట్టటమేనా దేశ అభివృద్ధి అని అన్నారు. ఇప్పటికైనా కూరగాయల ధరలను తగ్గించాలని, లేదంటే మహిళలంతా ఐక్యమై ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు. ఐద్వా వెస్ట్ మండల అధ్యక్షురాలు రమ మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకి పెరుగుతున్నాయని అన్నారు. ధరల నియంత్రణ చేస్తామని చెప్పిన మోడీ మోసం చేసి అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. సిలిండర్ ధర రూ.450 ఉంటే ప్రస్తుతం రూ.1250కి పెరిగిందని వాపోయారు. ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. పెరిగిన ధరలను తగ్గించకపోతే పోరాటాలు, ఆందోళనలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో వెస్ట్ మండల కార్యదర్శి ఉమ, మండల కమిటీ సభ్యులు రాధిక, స్వాతి, విజయ, కవిత, లక్ష్మీ, రజిత మరియు తదితరులు పాల్గొన్నారు.



కుల భోజనాలు కాదు...

జన భోజనాలను ప్రోత్సాహించండి

సీపీఐ(ఎం), రెడ్ స్టార్ యూత్

నవతెలంగాణ-గార్ల



రాష్ట్రంలో ఇప్పుడు కుల భోజనాలు కాదు జన భోజనాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సిఐటియు రాష్ట్ర నాయకులు వంగూరి రాములు, కందునూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గార్ల మండలంలోని పినిరెడ్డి గూడెం గ్రామంలో సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ యూత్ కమిటీల అధ్వ ర్యంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ 'వనభో జనాలు కాదు- కుల భోజనాలు' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులు గా వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న కొన్ని రాజకీయ పార్టీలు కులాలు, మతాల పేరుతో కార్యక్రమాలు చేపడుతూ కులాల ను ఓట్ల కోసం ఉపయోగించుకుంటున్నారని అన్నారు. కులాంతర వివాహాలు, కుల భోజనాలు చేసుకోవడం వల్ల కులం వివక్షత రూపు మాపదని కుల వివక్ష సమాజంలో వివిధ రూపాలలో వేళ్లానుకుని ఉందని అన్నారు. జన భోజనాలను ప్రోత్సాహించినప్పుడే కుల వివక్ష పొగొట్టడం జరుగుతుందని చెప్పారు. మారుతున్న జీవనశైలిలో మానవుడు క్షణం తీరిక లేని జీవితాలను గడుపుతూ కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ లతో కాలక్షేపం చేస్తూ అనేక రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. ప్రకృతిని ఆస్వాదిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులను ప్రకతి లోకి తీసుకవెళ్లే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ జ్యోతి నర్సింహ నాయక్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా, మండల కమిటీ సభ్యులు కె.కవితా, బి.హరి,యం.గిరిప్రసాద్, కె ఈశ్వర్ లింగం, ఎల్లయ్య, ఉపేందర్ రెడ్డి, సత్యవతి,నాగమణి, మౌనిక,మాజీ నాయకులు డి.వెంకటయ్య, డివైఎఫ్ ఐ, రెడ్ స్టార్ యూత్ కమిటీ సభ్యులు యం.ఉపేందర్, వి కొండయ్య, కోటి,ప్రణయ్, నరేష్, వెంకటేష్, కార్తీక్, వినీత్, సుధీర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.



మున్సిపల్ కార్మికులతో సమానంగా

జీపీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి, జేపీసీ ఛైర్మన్ రాపర్తి రాజు

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

మున్సిపల్ కార్మికులతో సమానంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇస్తూ జీఓ 60 వర్తింపజేయాలని, ప్రతి ఒక్కరికీ రూ.15600 వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి, జీపీ కార్మిక జేఏసీచైర్మెన్ రాపర్తి రాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 11వ రోజు కొనసాగింది. నియోజకవర్గ కేంద్రంలో వంటా వార్పుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాజు పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యలను, సత్వరమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 9ఏండ్లలో జీపీ సిబ్బంది సమస్యలను పరిష్కరించకుండా గ్రామంలో వెట్టిచాకిరీ చేపిస్తు, చాలీచాలని జీతాలు ఇస్తూ కాలం వెళ్లదీయడం సరికాదన్నారు. వేతనాలు పెంచి, పర్మినెంట్ చేస్తామన్న సీఎం కేసీఆర్ హామీ పదేండ్లు అవుతున్నా నెరవవేరలేదని అన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని, 2018లో 44 రోజులు సమ్మె చేస్తే తద్వారా జీవో 51 ప్రకారం మల్టీపర్పస్ విధానంలో రూ.8500 మాత్రమే పెంచారని అన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరారు. గతంలో కేటగిరీల వారీగా కార్మికులకు గుర్తింపు ఉండేదని, జీఓ 51తో గుర్తింపు లేకుండా పోయిందని, ఆన్లైన్లో మాత్రం మల్టీపర్పస్ వర్కర్‌గా ఉంటుందే తప్ప, కేటగిరిపై స్పష్టత లేదని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే వేతనాలు అందిస్తున్నారని, 2023 జనాభాతో పోలిస్తే కార్మికులు పని భారం ఎక్కువ అవుతుందని, అనేక గ్రామాల్లో జనాభా ప్రాతిదికన చూస్తే ఒక్కరి వేతనాన్ని ఇద్దరు, ముగ్గురు పంచుకొని శ్రమ చేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. గ్రామాల్లోని పాఠశాలల్లో స్కావెంజెర్లను కూడా తొలగించి, ఆస్థానంలో జిపి సిబ్బందిని వాడుకోవడం దుర్మార్గమైన చర్యగా వర్ణించారు. పంచాయితీ కార్మికుడు సహజ, ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితిలో ఉంటున్నాయని, రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. పని గుర్తింపు, హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. 40 రోజుల సమ్మె నోటీసు ఇచ్చి, 11 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని వాపోయారు. కార్మికుల శ్రమ ఫలితమే రాష్ట్రానికి ఉత్తమ అవార్డులు అన్న సంగతి రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోతుందన్నారు. బేషరతుగా ప్రభుత్వం చొరవ చూపి సమస్యల పరిష్కారానికి జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దయాకర్ రావు, రాష్ట్ర ప్రభుత్వం జేఏసీ నాయకులతో చర్చలు జరిపి గ్రామపంచాయతీ సమ్మె సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే 18న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, 21న చలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడతామని అన్నారు. అయినా స్పందించకపోతే 22న రాష్ట్ర జేఏసీలో సమరశీలంగా చర్చించి ఇతర రాజకీయ పార్టీలు, సామాజిక, ప్రజా సంఘాలు, ప్రజల సహకారంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కార్యదర్శి పగిడిపల్లి మల్లేష్, కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు గూడూరి భాస్కర్, జిల్లా నాయకులు బత్తిని వెంకన్న, రాజేష్, మండల అధ్యక్షుడు కందాలోజు రాజు, జగన్నాథం, బోసు రాజు, శ్రీనివాస్, బాలనర్సు, మేడ కోమల, కుంభం రాజు, పెంటమ్మ, లక్ష్మి, రమ, స్వరూప, యాదమ్మ, శోభ, తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం..!

మృత్యువాత పడుతున్న మూగజీవాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో విద్యుద్ఘాతానికి గురై మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. గద్దెల ఎత్తు తక్కువగా ఉండడం ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడం, ప్రధాన కూడళ్ల వద్ద కంచెలు లేని ట్రాన్స్‌ఫార్మర్లు, పంట పొలాల్లో, గ్రామాల శివారులో ప్రమాదకంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. మూగజీవాలు అటుగా మేదకు వెళ్లగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద విద్యుత్ షాక్ గురై మృత్యువాత పడుతున్నాయి. ఈ ఘటనలు మండలంలో పరిపాటిగా మారుతున్నాయి. ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో సైతం స్థానిక ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంపై మండిపడ్డారు. అయినా ఫలితం లేకుండా పోతోంది. దీంతో రోజుకో గ్రామంలో పశువులు విద్యుత్ షాక్ గురై చనిపోతున్నాయి. దీంతో పశువుల యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో ఈనెల 8న పులిగంటి రాజశేఖర్ అనే రైతుకు చెందిన రూ.80 వేల దుక్కిటెద్దు, తాడిచెర్ల గ్రామంలో ఈ నెల 15న పార్వతి రాజమల్లు అనే రైతుకు చెందిన రూ.60 వేల దుక్కిటెద్దు, ఆదివారం పెద్దతూండ్ల గ్రామానికి చెందిన దండిగా లింగయ్య అనే గొర్రెల కాపరికి చెందిన రూ.15 వేల విలువైన మేక తదితర ముగజీవాలు ప్రమాదకరమైన ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద విద్యుత్‌షాక్‌తో ప్రమాదవశాత్తు చనిపోయాయి. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు పట్టించుకుని ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్లు సరిచేసి ముగజీవాల ప్రాణాలు కాపాడాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శ్రీ శ్రీనివాస కిడ్నీ ఆంధ్రాలజీ సెంటర్(భూపాలపల్లి) ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో వచ్చిన 500 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అనంతరం మూత్ర పిండ వ్యాధి నిపుణుడు డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. నీటి కాలుష్యం ద్వారా వివిధ రకాల అనారోగ్య సమస్యలతో పాటు మూత్ర పిండాల సమస్యలు తలెత్తుతాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఉపేంద్ర ఆకాష్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు

అనాధలకు అండగా ఉండాలి : జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బుర్ర రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జీవితంలో స్థిరపడ్డ 2004 పూర్వ విద్యార్థులు అనాధలకు అండగా నిలవాలని, నాటి ప్రతిభ విద్యా మందిర్ ఉపాధ్యాయుడు నేటి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బుర్ర రమేష్ సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సింధూరి హొటల్‌లో ప్రతిభ విద్యా మందిర్ 2004 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జిల్లా గ్రంథాల సంస్థ ఛైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... 1996,2000లో ఉత్తమ కార్పొరేట్‌స్థాయి విద్యను అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఆ రోజుల్లో ఏడవ తరగతిలో, పదవ తరగతిలో జిల్లా మొదటి ర్యాంకులు సాధించి ప్రతిభ అవార్డులను తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతిభ విద్యా మందిర్‌లో చదువుకున్న వారిలో అమెరికాలో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. మరికొందరు భారతదేశంలో ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కొందరు సింగరేణి కంపెనీలో మరికొందరు ఉన్నతమైన వ్యాపారాల్లో స్థిరపడ్డారని వివరించారు. ప్రతిభ విద్యా మందిర్‌లో చదివి మంచి ఉన్నతమైన స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు భూపాలపల్లి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. జన్మనిచ్చిన ప్రాంతంలో పేద ప్రజలకు, అనాధ పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ ప్రాంత అభివృద్ధికి పెట్టుబడులు పెట్టాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రంథాలయ ఛైర్మన్ బుర్ర రమేష్ ను పూర్వ విద్యార్థులు పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ మందిర్ ఉపాధ్యాయులు దుప్పటి మొగిలి, గుంటి పోచయ్య, జోషి, మాధవాచారి, 2004వ పదవ తరగతి పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి



పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యమ లక్ష్యాలు నెరవేరలేదని రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఆగస్టు 20న హైదరాబాద్ ఇందిరాపార్కులో నిర్వహించే ఉద్యమ కారుల ఆత్మ గౌరవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా దాదాపు 1200 మంది వరకు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని తమ భవిష్యత్తు కుటుంబాల గురించి ఆలోచించకుండా వృత్తి, వ్యాపారాలు పక్కన పెట్టి ఉద్యమం చేశారని నేడు వారికి గుర్తింపు లేకుండాపోయిందన్నారు. ఆత్మ గౌరవం లేకుండా జీవనోపాధి కరువై జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ప్రకటించాలని, ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్ర సంక్షేమ పథకాలలో 20 శాతం కేటాయించాలని, నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని, ఉద్యమకారులకు పెన్షన్ ఉచిత బస్సు, ట్రైన్ పాస్, ఇంటి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరీదుల శ్రీనివాస్ గౌడ్, పోలోజు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పి సురేందర్ రెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ నర్రా సంపత్, మహిళా రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, ఉద్యమ కారులు బోయిన రాజయ్య, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాషా, తోకల గణేష్, ఊట్నూరి రవి ,గడ్డం సమ్మక్క, దుబాసి పార్వతక్క, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



మేడిగడ్డ బ్యారేజీ 22గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎగువన కురుస్తున్న వర్షాలతో జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధి కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు వారం రోజులుగా 36 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఆదివారం కొంతమేరకు వరద ప్రవాహం తగ్గడంతో మేడిగడ్డ బ్యారేజీ 22గేట్లు ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. దీంతో మేడిగడ్డ బ్యారేజీకి 69320 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 22గేట్లు తెరిచి 56730 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులు తున్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా 8472 క్యూసెక్కుల నీటిని అన్నారం బ్యారేజ్‌కు తరలిస్తున్నారు. మేడిగడ్డలో 97.90టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. అన్నారం బ్యారేజీకి ఎగువనుండి 401 క్యూసెక్కుల నీరు రావడం కన్నెపల్లి పంప్ హౌజ్ ద్వారా 5862 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది . దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు జలకళను సంతరించుకుని పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి.

గ్రామపంచాయతీ కార్మికుల భిక్షాటన

నవతెలంగాణ-గోవిందరావుపేట



గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 11వ రోజు లో భాగంగా ఆదివారం గ్రామపంచాయతీ కార్మికులు పస్రా గ్రామంలో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. నిరవధిక సమ్మె పట్ల ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అని, ప్రభుత్వం స్పందించి కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అనుమల వెంకన్న కార్యదర్శి సతీష్, సీతయ్య, అశోక్, సంపత్, రాజు, ఉప్పలయ్య సమ్మక్క, సాంబయ్య, జుమ్మిలాల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్టాపనకు విరాళాల సేకరణ

నవతెలంగాణ-గణపురం

మండలంలో పోచమ్మ తల్లి ఆలయ పున నిర్మాణం ప్రతిష్టాపన కోసం ఆదివారం కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రధాన రహదారిపై ఉన్న మెయిన్ రోడ్డు షాపుల్లో విరాళాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు విరాళాలు అందించారు. గ్రామంలోని ప్రజలందరూ విరాళాలు అందించి పున ప్రతిష్టాపనకు సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు.



నేడు పలిమెల మండల కేంద్రంలో ఉచిత న్యాయ సలహా కేంద్రం

నవతెలంగాణ-మహాదేవపూర్

పలిమెల మండలం, గ్రామపంచాయతీ ప్రజలకు నేడు ఉదయం 9.30గంటలకు పలిమెల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉచిత న్యాయ సలహా శిబిరం నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి జయశంకర్ జిల్లా ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్, లీగల్ అథారిటీ చైర్మన్ జస్టిస్ ఆనంద్ బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జస్టిస్ రామచందర్‌రావు, జిలా న్యాయవాదులు హాజరై కేసులపై సలహాలు సూచనలిస్తారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు హాజరై విలువైన న్యాయ సలహాలు సూచనలు అవగాహన చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇంట్లో నిలువ పాత్రలుగా 'బుర్రలు'

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆధునిక సమాజంలో ఇంకా ఈ 'బుర్రలు'తో పనేంటి అని అందరూ అనుకుంటారు. కానీ వీటిలో ఎంతో భద్రత ఉంటుందని, ఆహారానికి హాని ఉండదని, ఆరోగ్యానికి కూడా ఎలాంటి హాని ఉండదని గొత్తి కోయ వాసులు చెబుతున్నారు. తాతల కాలం నుండి కూడా ఈ బుర్రలు వినియోగాన్ని కొనసాగిస్తున్నామని తెలుపుతున్నారు. అడవికి వెళ్లే సమయంలో ప్రతి ఒక్కరు నీటితో నింపిన బుర్రలను సంకకు తగిలించుకొని అడవి పనులకు వెళ్తుంటారు. ఇప్పుడిప్పుడు కొత్తగా ప్లాస్టిక్ సీసాలను వినియోగిస్తున్నారని, వాటి వల్ల ఆరోగ్యానికి మేలు చేకూరదని గొత్తికోయలు చెబుతున్నారు.

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలవ్యాప్తంగా దేవునిగుట్ట, మొండ్యాల తోగు, జనగలంచ, ప్రాజెక్టు నగర్‌గుంపులో గొత్తికోయలు మొత్తంగా సుమారు 200 మంది ఉంటారు. మొక్కజొన్న, అడవి, తేనె, చిల్లగింజలు, ఇప్పపువ్వు, తదితర కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. వీరు నిత్యం అడవికి వెళ్లనిదే పూట గడవదు. ఇక్కడ ప్రతి ఇంటిలోనూ 10 నుండి 15 వరకు బుర్రలు వినియోగిస్తుంటారు. తాగునీటికి, ఆహార వస్తువుల నిల్వలకు, ఎండు మాంసం, బియ్యం, ఇప్ప పూల సారాయి పలు పదార్థాలను దాచుకోవడానికి వినియోగించుకుంటున్నారు. సాధారణంగా మార్కెట్‌లో దొరికే సొరకాయలు వంటివి కాకుండా వీరి వద్ద ఉన్న ఆనక్కాయ్ విత్తనాలను నాటుతారు. అవి గుండ్రంగా ఉండి తల భాగంలో మొన్న తేలి ఉంటాయి. కాయ మనను శుభ్రంగా కట్ చేసి లోపలి గింజలు గూజు పదార్థాన్ని తీసివేసి కొద్ది రోజులు నీటిలో నానబెట్టి తరువాత ఎండబెట్టి నారతో కట్టి అవసరాలకు వినియోగించుకునే మాదిరిగా బుర్రలు తయారు చేసుకుంటామని గొత్తికోయలు చెబుతున్నారు.

నేటికీ 'బుర్రలు' వినియోగం

నేడు మన కుటుంబాల్లో ఒక్కొక్క కుటుంబంలో ఐదు నుండి 10 తంప్సప్, పెప్సీ, స్ప్రైట్ కంపెనీల బాటిల్స్‌తో ఇంటిలో కాలం వెళ్లదీస్తున్నాం. ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా కూడా తప్పని పరిస్థితుల్లో కొందరు వినియోగిస్తున్నారు. కానీ, గొత్తికోయలు నేటికీ బుర్రలు మాత్రమే వాడుతున్నారు. మినరల్ వాటర్ కాకుండా వాగులు వంకలు, చెల్మలలో నీటిని తాగుతూ ఆరోగ్యంగా ఉంటున్నారు. వ్యవసాయ పనులకు చాలామంది ఇక్కడి ప్రాంతంలో గొత్తి కోయలపై ఆధారపడుతారు. ఇలాంటి పరిస్థితుల్లో గొత్తి కోయలు పాతకాలపు పద్ధతులను అనుసరిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. ఎంత ఎండవేసిన బుర్రలో ఉన్న నీరు వేడెక్కదని, ప్లాస్టిక్ సీసాలో ఉన్న నీరు వేడెక్కుతుందని గొత్రికోయలు తెలుపుతున్నారు. బుర్రలు మట్టి కుండలు కావడం.. చెక్కతో చేసిన గృహపకరణాలు వినియోగించడం మంచిదని సూచిస్తున్నారు.





అపరిశుభ్రంగా గ్రామాలు ?

జీపీ కార్మికుల సమ్మెతో ఎక్కడి చెత్త అక్కడే...

లోపించిన పారిశుధ్యం, పొంచి ఉన్న వ్యాధుల ముప్పు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పంచాయతీ కార్మికుల సమ్మె కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా 678మంది, మండల వ్యాప్తంగా 72మంది గ్రామపంచాయితి కార్మికులు గత పదకొండు రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే.దీంతో గ్రామాల్లో చెత్త సేకరించేవారు లేక మండలంలో 15 గ్రామాల్లోని విధుల్లో, రహదారులపై ఎక్కడి చెత్త అక్కడే పేరుకపోయింది. ఫలితంగా గ్రామాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. అసలే వానకాలం కావడంతో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉండడంతో పల్లెల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం 2020లో గ్రామాల్లో మల్టీ పర్పస్ వర్కర్లను నియమించింది. గ్రామాల్లో జనాభా దామాషా ప్రకారం ఒక్కో గ్రామపంచాయతీలో ఇద్దరు నుంచి నలుగురు చొప్పున అధికారులు నియమించారు. వీరు రోజుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు చెత్త తొలగించడంతోపాటు ఇతర పనులు చేస్తుంటారు.అయితే తమ సమస్యలు పరిష్కరించాలని మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులంతా సమ్మె బాట పట్టారు. దీతో మురుగు కాల్వల పరిశుభ్రత, ఇంటింటా చెత్త సేకరణ, డంపింగ్ యార్డుల నిర్వహణ, హరితహారంలో మొక్కలకు నీళ్ల పోయడం లాంటి తదితర పనులన్నీ నిలిచి పోయాయి. యంత్రాంగం మాత్రం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నట్లుగా ఎక్కడ క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. సమ్మె ఇలాగే కొనసాగితే గ్రామాల్లో పారిశుధ్యం లోపించి సీజనల్ వ్యాధుల బారిన పడక తప్పదని మండల ప్రజలు అంటున్నారు.

జిపి కార్మికుల డిమాండ్లు ఇవే...

జిపి కార్మికులను పర్మినెంట్ చేసి,వేతనాలు ట్రెజరి ద్వారా ఇవ్వాలి, కనీస వేతనం రూ.19,000, జీఓ60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600 ఇవ్వాలి. కారొబార్‌లకు సహాయ కార్యదర్శులుగా నియమించాలి.మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి,జివో 51ను సవరించాలి.ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.10 లక్షలు ఇవ్వాలి. 8 గంటల విధానాన్ని అమలు చేసి సెలవులు,పండుగ సెలవులు ఇవ్వాలి.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి.కార్మికులపై వేధింపులు,అక్రమ తొలగింపులు ఆపాలి. అయితే గ్రామాల్లో పదకొండు రోజులుగా సమ్మెలో ఉండటంతో సర్పంచ్ లు, కార్యదర్శులు, పంచాయతీ అధికారులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లుగా తెలుస్తోంది. విధుల్లో చెత్త తొలగించాలని ప్రజలు గగ్గోలు పెడుతున్న పరిస్థితి. ప్రత్యామ్నాయంగా ఎవరినైనా కార్మికులను తీసుకుందామంటే పారిశుధ్య పనులు చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదని పలువురు సర్పంచ్ లు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించి, సమ్మె విరమణ చేయిస్తేనే గ్రామాల్లో చెత్త,మురుగు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

గుడిసె వాసులపై ఎమ్మెల్యే చొరవ చూపాలి

సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గుడిసె బాసులపై స్థానిక ఎమ్మెల్యే చొరవచూపి పట్టాల పంపిణీ కషి చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కోరారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ పట్టణ కమిటీ సమావేశంలో పట్టణ కార్యదర్శి సోతుకుప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... సర్వే నెంబర్ 280 లో మూడు వెల మంది ఇల్లు లేని నీరు పేదలు గుడిసెలు వేసుకుని ఆరు నెలల నుండి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వంగాని రెవెన్యూ అధికారులు గాని ఇప్పటి వరకు గుడిసె వాసులను పట్టించుకోవడం లేదని అన్నారు.సొంత ఇల్లు లేక వెల రూపాయిల కిరాయిలు కట్టలేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని బ్రతుకుతున్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా పెద వానికి సొంత ఇల్లు లేని పరిస్థితి వుంది అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గుడిసె వాసులకు న్యాయం చేయాలని వెంటనే వాళ్లకు పట్టాలు ఇవ్వాలి అని కోరారు. ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు గుడిసె వాసులకు న్యాయం చేయకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉద్రితం చేస్తామని ప్రవీణ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు నేరెళ్ల. జోసెఫ్, వేముల. శ్రీకాంత్, పీక. రవి, సాబీర్, యాకుబ్, తిరుపతి, శ్రీనివాస్,రమేష్ చారి ,కౌశిక్, రాజు, వనిత లావణ్య, సంధ్య,సుమలత, మహేశ్వరి, స్వప్న, మమత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ గోపురామ్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆదివారం తెలంగాణ తొలి శాసనసభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అతనిని కలిసి ప్రమాదానికి గల కారణం అడిగి తెలుసుకుని ఓదార్చారు. అనంతరం రేగొండ మండల కేంద్రానికి చెందిన పురుషోత్తం రవి, , రొంటాల రంజిత్ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లా నాయకులు లెంకల రాజిరెడ్డి మాజి పిఎసిఎస్ చైర్మన్ గోపు బిక్షపతి, సూర నర్సింగరావు, గోగుల అశోక్ రెడ్డి, ఊకంటి వీరారెడ్డి,వావిలాల రమేష్, గుర్రాల సుమన్ రెడ్డి, రూపి రెడ్డి లింగారెడ్డి,బోయిన వినోద్ కుమార్, మంతెన సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

'ఓదెలు'కు 'మొగుళ్ళ భద్రయ్య' పరామర్శ

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలంలోని రాజేశ్వర్ రావుపల్లి గ్రామానికి చెందిన వేల్పుల ఓదెలు యాదవ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా స్థానిక కేశవాపూర్ ఎంపీటీసీ తోగరు అశోక్‌తో కలిసి ఆదివారం వారి కుటుంబాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పరామర్శించి విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయులైన శ్రేయోభిలాషి ఓదెలుకు నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అతని కుమారులైన తిరుపతి, కష్ణలను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సల్వాల శ్రీనివాస్ యాదవ్, జాతీయ మానవ హక్కుల కమిటీ వెంకటాపూర్ మండల శాఖ అధ్యక్షులు బొచ్చు రాజేందర్, గ్రామస్తులు వేములపల్లి కొమురయ్య, పెద్దపల్లి మొగిలి, ఒజ్జల ఓదెలు, కత్తుల అశోక్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.





మార్పు కోసం మహా ఉద్యమం

నవతెలంగాణ-మహాదేవపూర్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర పిలుపు మేరకు ఆగస్టు 1వ తేదీన జరగబోయే మార్పు కోసం మహా ఉద్యమానికి అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని మహాదేవపూర్ నగర కార్యదర్శి గోగుల కృష్ణ కోరారు. ఆదివారం మహాదేవపూర్ లోని జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి వారితో మాట్లాడి సంబంధిత వాల్ పోస్టర్స్ , కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా హాస్టల్ కన్వీనర్ పేట సాయి, నగర ఉపాధ్యక్షులు జోడు వెంకటేష్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ జక్కుల సుశాంత్, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ కుమ్మరి హరి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

18 నుంచి లక్షపత్రి పూజలు

నవతెలంగాణ-మహాదేవపూర్

జూలై 18 నుండి ఆగస్టు 16 వరకు, ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 14 వరకు మహదేవపూర్ మండలం లోని కాళ్వేరం ముక్తేశ్వర దేవస్థానంలో లక్షపత్రి పూజలు నిర్వహిస్తున్నట్టు ఆలయ చైర్మన్ లింగపల్లి శ్రీనివాసరావు, ఈవో మహేష్ ప్రకటనలో పేర్కొన్నారు. సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పూర్తి వివరాలకు 9676705067 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

జీపీ కార్మికుల సమ్మె @11వ రోజు

భిక్షాటన చేసి వినూత్న నిరసన

నవతెలంగాణ - ములుగు

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 11వ రోజు కొనసాగింది. ములుగు పట్టణంలో భిక్షాటన చేసి ప్రభుత్వానికి వినూత్న పద్దతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జీపీ జెఏసి కన్వీనర్ ఓ రఘు మాట్లాడుతూ వారి న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు, పర్మనెంట్ కోసం అనేక సంవత్సరాల తరబడి పోరాడుతున్నప్పటికీ న్యాయం జరగలేదని అన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ జితేంద్ర చారి, రాష్ట్ర కార్యదర్శి , ఓరిగంటి రఘు, జిల్లా కార్యవర్గ సభ్యులు, జేఏసీ సభ్యులు అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

మహాముత్తారం : మహాముత్తారం మండలవ్యాప్తంగా జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 11వ రోజుకు చేరింది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం వినూత్నంగా నిరసన తెలిపారు. వారికి మహాముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దులం మల్లయ్య మద్దతు తెలపారు.



గణపురం : గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం డప్పు చప్పులతో ఊరేగింపుగా భిక్షాటన చేశారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె 11వ రోజుకు చేరుకుంది. మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌళి మండల అధ్యక్షులు చెప్యాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, కారోబార్లు శివుడు రంజిత్ మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, మహబూబ్ పాషా. పొన్నం రఘు, సిబ్బంది జెన్నే రాధా, అమత, సమ్మయ్య, లక్ష్మి, సంధ్య, సమ్మక్క, రాణి పాల్గొన్నారు



మల్హర్‌రావు : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితి సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం పదోవ రోజుకు చేరుకుంది. నాచారం,తాడిచెర్ల గ్రామాల్లో జిపి సిబ్బంది వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటా భిక్షాటన చేపట్టారు. వారికి నాచారం గ్రామ ఉప సర్పంచ్ శారదా రవి,తాడిచెర్ల వార్డు సభ్యుడు బండి స్వామి సంగిభావం ప్రకటించారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం 11వ రోజు కొనసాగింది. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని నిరసన వ్యక్తం చేశారు. సంఘం అధ్యక్షుడు ఠాకూర్ కేసర్ సింగ్, ఐదు మండల ఇన్‌చార్జి రాజబాబు, నాయకులు సతీష్, సరోజన, రవీందర్, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం గోదావరి వద్ద చెత్తాచెదారం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గోదావరి నది వద్ద చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో సందర్శకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తుండగా చెత్తాచెదారంను తొలగించడంలో గ్రామపంచాయతీ కానీ ప్రభుత్వ అధికారులు గానీ పట్టించుకోవడంలేదని కాళేశ్వరానికి వచ్చే సందర్శకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ గాని, దేవస్థానం అధికారులు గాని చెత్తాచెదారం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-గోవిందరావుపేట

1969-70లో మండల కేంద్రంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి గొంది దివాకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది. నాటి గురువులు, విద్యార్థులు ఒకరినొకరు కలుసుకోవడం అనుభవాలు జ్ఞాపకాలు పంచుకోవడం మధుర స్మృతిగా అభివర్ణించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వారి స్థితిగతులను, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. జీవితంలో వివిధ స్థాయిలో ఉన్న మిగిలిన వీరు ఒక వేదిక నిధికి చేరడం నిజంగా అందరం హర్షిచదగ్గ విషయం. అనంతరం గురువులు వైకుంఠం, పీఎం ప్రభాకర్, రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీల్‌ను ఘనంగా సన్మానించారు.

బీసీ లోన్లు అర్హులకే మంజూరు చేయాలి బీజేపీ

నవతెలంగాణ - ములుగు

బీసీ లోన్లను అర్హులకే మంజూరు చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు భూక్య జవహర్లాల్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ లోన్లు కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకే మంజూరు చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని అధికారులు గుర్తించి అర్హులకు అందించాలన్నారు. మిగతా మిగతా బీసీ కులాలకు కూడా లోన్లు కేటాయించి అందరికీ న్యాయం చేయాలన్నారు. లోన్ల మంజూరులో పారదర్శకత ప్రదర్శించాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం మానుకోవాలన్నారు. ఏమాత్రం అవకతవకలు జరిగిన ఊరుకోమని భాజపా ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్,ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్, కాసార్ల సురేష్. మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు గువ్వా సాంబయ్య మండల్ నాయకులు తంగళ్లపల్లి శ్రీధర్, సోనాసింగ్,గువ్వా శరత్, రూప్ సింగ్,పాపయ్యాపల్లి భూత్ అధ్యక్షులు ప్రేమ్ సింగ్,అజ్మీరా రాకేష్, ధరం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకు ఘన స్వాగతం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహణీయుల పుణ్యస్థలాలు, జన్మస్థలాల సందర్శనలో భాగంగా పెద్దపల్లి జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ లండన్‌లోని అంబేద్కర్ మ్యూజియం సందర్శించి తిరిగి స్వదేశానికి చేరుకున్నారు. శనివారం రాత్రి హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్ట్‌లో ఆయనకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మంథని నియోజకవర్గం శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఫ్లకార్డులతో స్వాగతం పలికి గజమాలలు, షాలువాలు, బొకేలతో సత్కరించారు. మారుమూల ప్రాంతమైన పలిమెల, మహాముత్తారం, మహాదేవపూర్‌తో పాటు కాటారం, మలహార్, మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్ మండలాల నుండి వందల సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలి రావడంతో ఎయిర్ పోర్ట్ నినాదాలతో దద్దరిల్లింది. మహనీయుల పుణ్య స్థలాలు, జన్మ స్థలాల సందర్శనలో భాగంగా ఇప్పటికే పలువురు మహనీయుల పుణ్యస్థలాలు, జన్మ స్థలాలను సందర్శించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అంబేద్కర్ మ్యూజియంను సందర్శించిన ఆయన తిరుగుప్రయాణమై శనివారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్నారు. మహాదేవపూర్ మండలం నుండి మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాపు, ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, నాయకులుప్రకాష్ పెండ్యాల మనోహర్ రమేష్ అలీమ్ ఖాన్ జక్కయ్య పాల్గొన్నారు.



మేరు కులస్తులందరికి బీసీ ఆర్థిక సాయం రూ.లక్ష ఇవ్వాలి

మేరు సంఘం ఎన్నికల కన్వీనర్ బాలాజీ

నార్లాపూర్ మేరు సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -తాడ్వాయి

కుట్టు పని పైనే ఆధారపడి జీవిస్తున్న మేరు కులస్తులందరులకి లక్ష రూపాయల బీసీ ఆర్థిక సహాయాన్ని అందివ్వాలని ములుగు జిల్లా మేరు సంఘం ఎన్నికల కన్వీనర్ గూడూరు బాలాజీ, వరంగల్ జిల్లా కన్వీనర్ పెండ్యాల హరిప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలోని నార్లాపూర్‌లో ఆదివారం నార్లాపూర్ మేరు సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేరు కులస్తులు తమ కులవృత్తి కుట్టుపని మీదనే ఆధారపడి జీవిస్తున్నామన్నారు. మేరు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఇవ్వబోతున్న లక్ష రూపాయల బిసి ఆర్థిక సహాయాన్ని ములుగు జిల్లాలో దరఖాస్తు చేసుకున్న మేరు కులస్తులందరికీ ఇవ్వాలని కోరారు. ఆధునిక సమాజంలో రెడీమేడ్ వస్తువులు రావడంతో కుట్టుకొని తగ్గిపోయి కుటుంబం గడువకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ప్రభుత్వం టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి మేరు కులస్తులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో యూనిఫామ్ కుట్టే పనిని మేరు కులస్తులకు ఇవ్వాలన్నారు. మీరు సంఘాలకు ప్రభుత్వ భూమిని కేటాయించి, కమ్యూనిటీ హాల్ నిర్మించి, ఉచితంగా జూకీ పెద్ద కుట్టు మిషన్ ఇవ్వాలన్నారు. ఎన్నిక అనంతరం నార్లాపూర్ మీరు సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. నార్లాపూర్ మేరు సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా మాడిశెట్టి కొమరయ్య, ప్రధాన కార్యదర్శి గా పోడిశెట్టి రామలింగం, ఐదుగురు ఉపాధ్యక్షులు, అయిదుగురు కార్యదర్శులు, ఐదుగురు కార్యనిర్వహణక కార్యదర్శిలు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు కొండ సత్యనారాయణ, కీర్తి రాజు, మేరు కులస్తులందరూ పాల్గొన్నారు.





గడప గడపకు పాదయాత్ర

నవతెలంగాణ-మహాదేవపూర్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి చేపట్టిన గడప గడపకు పాదయాత్ర కార్యక్రమం మండలంలో 9వ రోజు కొనసాగింది. మద్దులపల్లి గ్రామంలో ఆదివారం ఇంటింటికి, వాడ వాడకు వెళ్లి ప్రజా సమస్యలు అడిగా తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అభివృద్ధి చూసి మరోసారి కేసీఆర్‌ను సీఎంగా గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని దేశంలోనే సంక్షేమ పథకాలలో, అభివద్ధిలో మొదటి స్థానంలో సీఎం నిలిపారన్నారు. అనతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన సర్పంచ్



నవతెలంగాణ-పర్వతగిరి

అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన తెలంగాణ రాష్ట్ర గ్రామణాభివృద్ధి, పంచాయితీరాజ్, మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయకర్‌రావు ను ఆదివారం పర్వతగిరి సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్ రావు హన్మకొండ లోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పర్వతగిరి ఎంపీటీసీలు మాడుగుల రాజు, పోలీస్ కానిస్టేబుల్ రాజేందర్, గాడుదుల రాములు, తాళ్ళపెల్లి శ్రీనివాస్, జనగాం రాజేంద్రచారి, రవి తదితరులు ఉన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నడికూడ

చిన్ననాటి మిత్రుడు శ్రీ.శేముక్కెర యుగేందర్ కుమార్తె వర్షిత సారీ ఫంక్షన్ కు నడికూడమండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి హాజరై ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర సురేష్ గౌడ్, మండల బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు మోర్తాల శంకర్‌రావు, కౌకొండ మేకల సతీష్, గ్రామకమిటి అధ్యక్షుడు ముక్కెర రాజు నాయకులు పిల్లల లింగయ్య, ముక్కెర హరినాధ్, ముక్కెర సదాశివుడు, పేర్వాల శరత్ బాబు, ఉపసర్పంచ్ ముక్కెర సురేష్, ముక్కర మహేష్, తదితరులు పాల్గొన్నారు.



రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-సంగెం

డీలర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండలోని ఎమ్మెల్యే స్వగృహంలో సంగెం మండల రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అంద జేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎంగా భాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలోని ప్రజల ఆకలి తీర్చడంలో విజయం సాధిస్తున్నారని చెప్పారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. బియ్యం పంపిణీలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. గోదాంలో పడుతున్న ఇబ్బందులను సంబంధిత మంత్రి దృష్టికి తీసుకొనిరానున్నట్లు చెప్పారు. తక్కువ కమిషన్‌తో పని చేస్తున్న డీలర్లను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుందన్నారు. మండలంలో అర్హులైన రేషన్ డీలర్లందరికి డబుల్ బెడ్ రూమ్‌లని అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్‌రెడ్డి, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఉమెందర్‌గౌడ్, మెరుగు వీరేశంగౌడ్, వాసం సాంబయ్య, మాడుగుల ఆగయ్య, వెంకటేశ్వర్లు, అజయ్ కుమార్, రవి, వివిధ గ్రామాల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.



మూడు గంటల కరెంట్ కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-మట్టెవాడ

నాడు 2001లో వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి నేడు వ్యవసాయాన్ని, రైతన్నలను ధగా చేయలని చూస్తున్నాడని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఖిలావరంగల్ పడమర కోట అర్బన్ హెల్త్ సెంటర్ నుండి గంగాదేవి గండి వరకు రూ,60లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ పనుల ప్రారంభోత్సవం చేసిన అనంతరం రైతుల సమావేశంలో పాల్గొనడానికి విచ్చేసిన ఆయనకు చమన్ సెంటర్ నుండి బైక్ ర్యాలీగా వెళ్లిన తరువాత రైతులు ఎమ్మెల్యే ను పూలు చల్లుతూ ఎడ్లబండి పైన సమావేశ స్థలానికి ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అధ్యక్షత జరిగిన రైతుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతన్నలు తప్పకుండ ఆలోచించి 3పంటల కెసిఆర్ ప్రభుత్వాన్ని, వ్యవసాయాన్ని పండగ చేసింది కెసిఆర్‌ను కాపాడుకోవాలని, అలాగే 3గంటల కరెంట్ చాలు అన్న రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఉచిత 24గంటల కరెంటు కొనసాగాలంటే, రైతన్నలు 3పంటలు పండించుటకు, రైతు బందు, రైతు భీమా పథకాలు ముందుకు పోయేందుకు ప్రజలందరూ, రైతన్నలు కెసిఆర్‌కు మద్దతివ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ కేడెలా జనార్ధన్, 38వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదామోదర్, చింతాకుల సునీల్, డైరెక్టర్స్ నర్సయ్య, శ్రవణ్, విజయ్, అభిషేక్, చందర్, రాంబాబు, ఉల్ఫాత్, రాజారం, భిక్షపతి, కర్ణాకర్, అమర్, రైతులు రాజేష్, చిన్నయ్య కుమారస్వామి, వెంకటేశ్వర్, రవి, చందు తదితరులు పాల్గొన్నారు.



మహిళల అభ్యున్నతికి తెలంగాణ పెద్దపీట

ఎంపీపీ కందగట్ల కళావతినరహరి

నవతెలంగాణ-సంగెం

మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అయ్యప్ప స్వామి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు లిమిటెడ్ సంఘం కుంటపల్లి 19వ వార్షిక మహాసభ సమావేశం అధ్యక్షురాలు రమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ కందగట్ల కళావతినరహరి మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట, మహిళా సంఘాల ద్వారా రుణాలు, జిల్లా సమైక్య, మండల సమైక్య, గ్రామ సంఘం ద్వారా రూ.15 లక్షల 51,000 బ్యాంకు నుండి బ్యాంకు లింకేజీ రూ1 కోటి 79 లక్షలు, స్త్రీనిధి ద్వారా రూ.76 లక్షలు రుణాలు పొంది మహిళలు స్వయంకృషితో చిన్నతరహా పరిశ్రమలు వ్యాపారాలు స్థాపించి ఆర్థికంగా ఎదిగి అన్నిరంగాలలో రాణించాలని, తెలంగాణ ప్రభుత్వము మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తీసుకొని వ్యాపారాలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని, రుణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ సంఘం ఈసంవత్సరము లాభమును 91,983 ఆడిట్ వార్షిక నివేదిక చదివి వినిపించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావటి వెంకటయ్య, సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ బొజ్జ సురేశ్,ె సెర్ప్ వివోఏ దుండి మాధవి, వార్డ్ సభ్యులు చిర్ర సంధ్యారాణి, రావుల రమాదేవి, అధ్యక్షురాలు రమాదేవి, కార్యదర్శి యమునా, కోశాధికారి లత, ఉపాధ్యక్షురాలు సరిత, సహాయ కార్యదర్శి రజిత, వివిధ సంఘాల మహిళ సభ్యురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.



విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలపై పోరాడాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్

నవతెలంగాణ-హనుమకొండ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ ఉద్యోగులు కలిసికట్టుగా పోరాడాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ పిలుపు నిచ్చారు. ఆదివారం టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన హన్మకొండ జిల్లా కార్యాలయంలో జరిగిన టీపీటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథి గా హాజరైన రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పీసీ) ఆధ్వర్యంలో దశలవారీ పోరాటం నిర్వహించాలని నిర్ణయించినట్లు భోగేశ్వర్ తెలిపారు. యూఎస్పీసీ ఇచ్చిన పోరాట కార్యక్రమాలన్నింటిలో ఉపాధ్యాయులు సంఘాలకు, అనుబంధాలకు అతీతంగా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పెద్ద సంఖ్యలో ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, ఉపాధ్యక్షులు జె.స్వామి, వేల్పుల రవీందర్, బుచ్చాచారి, ఈదుల వీరాస్వామి, బి.పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఎల్కతుర్తి

పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, హనుమకొండ జిల్లా జడ్పీచైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్‌లు ఆదివారం ప్రారంభించారు. మండల కేంద్రంలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సూరారం గ్రామములో సూరారం నుండి వీరనారాయణపూర్ వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణానికి రూ.కోటి 65 లక్షలతో నిర్మిస్తున్న కల్వర్టును శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, గతంలో ఏమన్నా పని జరగాలంటే ఎన్నిసార్లు పాలకుల చుట్టూ తిరిగినా పనులు కాకపోయేవన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల సలహాలు, సూచనలతో సంబంధిత పనులు చేసుకుంటున్నామన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో వర్షాలు లేక మెట్ట ప్రాంతంగా, పంటలు సరిగా పండక ఇక్కడ రైతులు వలస వెళ్లే వారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం, దేవాదుల రిజర్వాయర్ ద్వారా, రెండు పంటలకు నీరు అందిస్తున్నామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు త్వరలోనే ప్రారంభించుకొని ఒక లక్ష 6 ఎకరాలకు రెండు పంటలు సరిపడా నీరు వస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగడ



నాగేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గొల్ల మహేందర్, ఎల్తూరి స్వామి, తంగెడ మహేందర్, పిట్టల మహేందర్, బీఆర్ఎస్వి హుస్నాబాద్ ప్రధాన కార్యదర్శి గోడిశాల వినయ్ గౌడ్ , సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్ యాదవ్, అల్లకొండ రాజు, తదితరులు ఉన్నారు.

కేసీఆర్ లక్ష్యం..మూడు పంటల సాగు..

కాంగ్రెస్‌ది మూడు గంటల కరెంటు

కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా..

24 గంటలు వెలుగునిచ్చే బీఆర్ఎస్ రావాలా..?

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు రైతు వేదికల వద్ద చర్చ

ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట

సీఎం కేసీఆర్ లక్ష్యం మూడు పంటల సాగు విస్తరణ అయితే కాంగ్రెస్ మూడు గంటల కరెంటు విధానం..కటిక చీకట్ల కాంగ్రెస్ పాలన కావాలా..24 గంటలు వెలుగునిచ్చే బీఆర్ఎస్ కావాలో ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వాఖ్యలను నిరసిస్తూ నేటి నుంచి రైతు వేదికల వద్ద చర్చ పెట్టాలి.." అంటూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గాలంలోని రైతు వేదికల వద్ద వెయ్యి మందితో సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ తీరును ఎండగడుతామన్నారు. ఎకరానికి గంట కరెంట్ చాలు అంటూ రేవంత్ రెడ్డి 24 గంటల విద్యుత్ సరఫరా వద్దంటూ చెప్పిన వాఖ్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల విద్యుత్ కావాలో కాంగ్రెస్ ఇచ్చే 3 గంటల విద్యుత్ కావాలో రైతుల నుంచి సాధారణ ప్రజల వరకు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. నాడు కాంగ్రెస్ ఇచ్చిన ఉచిత విద్యుత్ అంతా కోతల విద్యుత్ అన్నారు. ఇచ్చిన 4 గంటల విద్యుత్ కోసం రాత్రి వేళల్లో బావుల వద్దకు వెళ్లి అనేక మంది రైతులు ప్రమాదాల భారిన పడి మృతి చెందిన సంఘటనలు ఇంకా కండ్ల ముందే కదులాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆబాధలు ఇకపై ఏ రైతు కుటుంబాలకు ఉండొద్దని సీఎం కేసీఆర్ 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఫలితంగా నేడు రైతులు నిబ్బరంగా పంటలను సాగు చేస్తున్నాడని గుర్తు చేశారు. వ్యవసాయానికి మూడు గంటలు చాలని కాంగ్రెస్ విద్యుత్ రంగంపై



తన అవగాహన రాహిత్యాన్ని బయటపెట్టుకొని ప్రజలకు అడ్డంగా దొరికిపోయారని విమర్శించారు. కాంగ్రెస్ మూడు గంటల విద్యుత్ విధానాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లి రైతు వేదికల వద్ద చర్చపెట్టాలన్నారు. నాటి కాంగ్రెస్ పాలనలో కరెంటు పరిస్థితి ఎలా ఉండేదో నేడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటల విద్యుత్ ఎలా ఉందో తేల్చిచెప్పి ఎండగట్టాలన్నారు. రైతుల కష్టాలు నాడు ఎలా ఉందో నేడు సాగు ఎలా ఉందో కండ్లకు కట్టినట్టు ఉండేలా మండల, నియోజకవర్గ కేంద్రాలలో హోర్డింగ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ఫ్లెక్సీలు అమర్చాలన్నారు. ప్రతి సమావేశాన్ని మీడియాలో, సోషల్ మీడియాలలో ఖచ్చితంగా కవరేజ్ అయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు సూచించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి మార్గదర్శకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ముఖ్య కారణం రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ త్రీ కారణమని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్‌లు అన్నారు. మండలంలోని సూరారం గ్రామంలో నిర్మించిన భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి, పట్టుదల తోటి వారు రాసిన రాజ్యాంగంతో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. నూతన రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు .అనంతరం హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం సృష్టికర్త పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరు సమాన హక్కులతో జీవిస్తున్నారంటే అంబేద్కర్ కృషివల్లే అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే రాష్ట్ర ఏర్పడిన తర్వాత అన్ని గ్రామాలు అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. కులాలతో, మతాలతో, సంబంధం లేకుండా 18 సంవత్సరాల వయసు ఉన్నవారికి ఓటు హక్కును రాజ్యాంగంలో పొందుపరిచారు. డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప నాయకుడు ఈరోజు ప్రజలందరూ సమాన హక్కులతో, సంతోషంగా ఉన్నారంటే ఆయన రాసిన రాజ్యాంగం వల్లే అని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుర్ర సాంబమూర్తిగౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, రైల్వే బోర్డు సభ్యులు ఎల్తూరి స్వామి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు , ఎంపీటీసీల పురం మండల అధ్యక్షులు కడారి రాజు, మాజీ ఎంపీపీలు మేకల కోమల, తంగెడ శాలిని, మహేందర్. సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి పిట్టల మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్, సోషల్ మీడియ అధ్యక్షులు గుండేటి సతీష్, వొడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, నాయకులు బిఏ కొమురయ్య ,వేముల సమ్మయ్య, వేముల శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చేరాలు, బాబు, నాగేశ్వర్, సాతూరి చంద్రమౌళి, వెంకన్న, దేవేందర్ రావు, శ్రీనివాస్, సంపత్‌రావు ,సుధాకర్, మండల యూత్ ఉపాధ్యక్షులు ఈరా కమలాకర్, మహేందర్ రెడ్డి, సుర సాంబరాజు , యాకుబ్ పాషా, ప్రహ్లాదరావు, భాస్కర్, ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, కిషన్, అంబేద్కర్ సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల అభ్యున్నతికి సహకరిస్తా

తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

మున్నూరు కాపులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, అందుకు తన పూర్తి సహకారం ఉంటుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఆదివారం 19వ డివిజన్ వివేకానంద కాలనీలో మున్నూరు కాపు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల్యే నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని రూ.3,800 కోట్లతో అద్భుతమైన ప్రగతి సాధించామని, గల్లిగల్లిన సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం జరిగిందని, రూ.1250కోట్లతో నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అతి త్వరలో అందుబాటులోకి వస్తుందన్నారు. రూ.75 కోట్లతో నూతన బస్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన, జిల్లా కేంద్రం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. తాను ఎంతో శ్రమించి నూతన కలెక్టరేట్ తూర్పు నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తూర్పు నియోజకవర్గం అంటేనే నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలు నివసించే ప్రాంతమని, ఈప్రాంతంలో కలెక్టరేట్ ఏర్పాటు చేసి పేదల ఆస్తి విలువ గొప్పగా పెరిగేలా చేశామన్నారు. ఇక్కడ అజంజాహి మిల్స్ కార్మికులైన 319మందికి స్థలాలు కేటాయించడం జరిగిందని, గతంలో స్థలాల విలువ తక్కువ ఉండేదని కలెక్టరేట్ ఏర్పాటు తర్వాత బ్రహ్మాండంగా విలువ పెరిగిందన్నారు.



స్వాతంత్రం వచ్చిన నాటి నుండి తెలంగాణ ఏర్పాటు వరకు ఇతర రాజకీయ పార్టీలు పరిపాలించాయని ఎఒక్కరు ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడలేదని, అలాంటోళ్లు నేడు మీముందుకు వస్తున్నారు. నిలదీసి అడగాలని కోరారు. ఇన్నెండ్లలో ఎవరు తీసుకురానటువంటి నిధులు రూ.4000 కోట్లు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, గోరంట్ల మనోహర్, పల్లకొండ హరికుమార్, బొట్ల సదానందం, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నిమ్మని రాజు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

పేద, సామన్య కుటుంబాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటూ సంక్షేమ పథకాలను ఎక్కడ రాజీపడకుండా అమలు చేస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. క్యాంప్ కార్యాలయంలో 138 మందికి రూ.37.53లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించడానికి అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తుందన్నారు. ఇప్పటికే నర్సంపేటలో రూ.70 కోట్లతో అత్యాధునిక జిల్లా ఆసుపత్రి నిర్మాణం పురోగతిలో ఉందని త్వరలో వైద్య బోధన ఆసుపత్రిగా మారబోతుండడం శుభపరిణామన్నారు. ఇకపై ఇక్కడనే అన్ని రకాల సూపర్‌స్పెషాలిటీ స్థాయిలో ప్రభుత్వం వైద్యం అందించనుందని తెలిపారు. సీఎం రిలీఫ్‌ఫండ్ కింద అత్యవసర స్థితిలో వైద్యం చేయించుకోనే ఆర్థిక స్థోమత లేనివారికి ఎల్‌వోసీ



అందజేస్తుందన్నారు. ముందుగా సొంత డబ్బులతో చికిత్స తీసుకున్న వారికి వైద్య ఖర్చులకు ఆర్థికసాయం చేస్తుందని చెప్పారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈస్కీమ్‌కు అర్హులే అవుతారన్నారు. ఈఅవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ హబ్‌గా నర్సంపేట

సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు' పెద్ది' కృతజ్ఞతలు

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం జిల్లా ఆసుపత్రిని 250 నుంచి 650 పడకల సామార్థ్యానికి పెంచిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఆదివారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేటలో వైద్య బోధన కళాశాల ఆసుపత్రితో సమగ్ర స్వరూపంగా మారనుందన్నారు. ఆసుపత్రిలో 1850 ఉద్యోగ నియమాకాలు చేపట్టనున్నారని, పరోక్షంగా చదువుకున్న యువతకు, ఇతరులకు మరెన్నో ఉపాధి కల్పనకు అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వైద్యం, విద్యతో ఈప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి రానుందని సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సంపేటకు మరో అరుదైన గౌరవాన్ని ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు.



మేరలకు టెక్స్‌టైల్స్ పార్కులో ఉపాధి అవకాశాలు

సంఘ భవనానికి రూ.10లక్షలు కేటాయింపు

నవతెలంగాణ-నర్సంపేట

టైలర్ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మేరలకు కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కులో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. మేర సంఘం మండల, పట్టణ నూతన కార్యవర్గం ఎన్నుకున్న అనంతరం ఎమ్మెల్యేను కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఉపాధి అవకాశాలను మరింతగా మెరుగపర్చడానికి నర్సంపేట కేంద్రంగా ప్రభుత్వం నుంచి విద్యా, వైద్య రంగాలను అభివృద్ధి చేస్తున్నా మన్నారు. వృత్తిపై ఆధారపడిన వారికి ఉపాధి మెరుగుపడనుందన్నారు. మరింత నైపుణ్యతను పెంచి ఉపాధి అవకాశాలను కల్పించడానికి శిక్షణ కూడా ఇస్తున్నామని గుర్తు చేశారు. టెక్స్‌టైల్స్ పార్కులో నైపుణ్యత సాధించిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో మేర సంఘం మండల అధ్యక్షులు ఓడపెల్లి గోవర్ధన్, పట్టణ కమిటీ అధ్యక్షులు రామగిరి రవికుమార్, మండల, పట్టణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



అతుకుల బొంతగా సిమెంట్ రోడ్డు

అధికార పార్టీ కాంట్రాక్టర్ తీరుపై మండిపడుతున్న ప్రజలు

గుంతల్లో వాహనాలు పడి గాయాలకు గురవుతున్న ప్రజలు

నిర్లక్ష్య ధోరణిలో పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూర్

కోట్లాది రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం మారుమూల గ్రామాలలో సైతం మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం కోసం రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తే అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ కక్కుర్తితో కేంద్ర లక్ష్యం నీరు కారి పోతుంది. ఆత్మకూర్ మండలం నాగయ్యపల్లి గ్రామానికి జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ప్రభుత్వం 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తే గత 4 నెలల క్రితం నాగయ్యపల్లి గ్రామ పంచాయితీ నుండి మొదలై పల్లె ప్రకృతి వనం మీదుగా పోచమ్మ గుడి నుండి ఊరి మధ్యలో రోడ్డుకు కలిపారు. ఒకటి గ్రామపంచాయతీ దాటిన తర్వాత, రెండవది పల్లె ప్రకృతి వనం దగ్గర రెండు చోట్ల రెండు ఫీట్ల వెడల్పుతో రోడ్డు పోయకుండా అతుకుల బొంతగా వదిలేయడంతో గ్రామ ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దీనితో రెండు ఫీట్ల గుంతలు..రోడ్డు వెడల్పు ఉండడం వలన ప్రజలు వాహన దారులు ఆగుంతలో నుండి దాటుతున్న క్రమంలో జారి పడి గాయాలపాలవుతున్నారు. ఆటోలు, ట్రాక్టర్లు గుంతల దగ్గర రోడ్డు క్రింది నుండి రావడం వలన బురదకు అక్కడే దిగబడి పోతున్నాయని, గ్రామస్తులు ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టుకున్నా కూడా పట్టించుకోవడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. సదురు అధికార పార్టీ కాంట్రాక్టర్ ఎమ్మెల్యే సమీప బంధువు కావడంతో అధికారులు ఎమ్మెల్యేతో ముప్పు వాటిల్లుతుందని కాంట్రాక్టర్ ఎలా చేసినా కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఇంజనీరింగ్ అధికారులు అధికార పార్టీ కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్నారని గ్రామస్తులు విమర్శలను గుప్పిస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు చొరవ చూపి గ్రామస్తుల ప్రధాన సమస్య అయిన రోడ్డులను మరమ్మత్తులు చేసి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని నాగయ్యపల్లి గ్రామస్తులు వేడుకుంటున్నారు.

రెండు రోజుల్లో సీసీ రోడ్డు పనులు పూర్తిచేస్తాం

పీఆర్ డీఈ లింగారెడ్డి

దీనిపై పీఆర్ డీఈ లింగారెడ్డిని వివరణ కోరగా నాగయ్యపల్లి గ్రామంలో రెండు చోట్ల పోయకుండా వదిలిన సీసీ రోడ్డు మరమ్మత్తులను రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. కాంట్రాక్టర్‌కు రెండు మూడు సార్లు గుర్తు చేశామని అయినా వినడం లేదని పీఆర్ అధికారులు తెలిపారు. రెండు రోజుల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా కల్పిస్తామన్నారు.



ఆటో డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీ నియామకం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం కడిపికొండ భూలక్ష్మి ఆటో యూనియన్ ఎన్నికల్లో నూతన అధ్యక్షులు గుజ్జెటి హనుమయ్యా , ప్రధాన కార్యదర్శి బల్సూరి రవి, కోశాధికారి నర్మెట్ట రాజు, ఉపాధ్యక్షులుగా జీర్ర సతీష్ కుమార్, ప్రచార కార్యదర్శి జెట్టి రాంప్రాసాద్, ముఖ్య సలహాదారులు మేకల సాధానందం, నర్మెట్ట మోహన్, గౌరవ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి సాదినేని సుధాకర్‌లు ఎంపికయ్యారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులను సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలలో పాల్గొన్న ఆటో డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలపడం జరుగుతుందని, యూనియన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

యువకులకు క్రికెట్ కిట్ల అందజేత



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామంలో బెజాడి ట్రస్ట్ తరఫున యువకులకు క్రికెట్ కిట్లను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా ఎదగడానికి కారణం యువకులే అని, దేశం 100 సంవత్సరాల స్వతంత్ర వేడుకలు జరుపుకునే నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవించబడడానికి కారణం మూల స్తంభాలు యువకులే అని, యువతతోనే దేశం ప్రపంచ స్థాయిలో విశ్వగురువుగా నిలబడబోతుందని, యువకులు అన్ని రంగాలలో అద్భుతాలు సృష్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్ కుమార్, బూత్ అధ్యక్షులు నరసింహ, శ్రీనివాస్, ప్రవీణ్, రాజు, శ్రీకాంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. ఆదివారం దుర్గామా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ఆసుపత్రిలో పలువురుని పరామర్శించి అందుతున్న వైద్య సేవ సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో పేదలకు ఉచిత వైద్యాన్ని అందించే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సౌకర్యాలను కల్పించడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అవసరార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఎమ్మెల్యేతో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు ఉన్నారు.

క్షేత్రస్థాయి సిబ్బందిపై నిర్లక్ష్యం తగదు : సీపీఎం



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి గ్రామపంచాయతీ ఉద్యోగులు. సిబ్బంది సమస్యల పరిష్కారంలో పాలకుల నిర్లక్ష్యం తగదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న విమర్శించారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సీపీఎం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బెల్లి సంపత్ అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదని, ఎన్నోసార్లు జీపీ కార్మికులు విన్నపాలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని, గత 11 రోజులుగా గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జీపీ కార్మికులు చేపట్టిన దీక్షలకు సంఘీభావం తెలుపుతూ వారికి సీపీఎం మద్దతు ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని లేనియెడల కార్మిక ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కా ర్యక్రమంలో మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమ సత్యం, సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, మాసంపల్లి నాగయ్య, మూస్కు ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రమాదవశాత్తు మరణించిన రాగం కిష్టయ్య అనే కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రాజయ్య శనివారం రాత్రి అందజేశారు. మండలంలోని మాణిక్యపురం గ్రామంలో గ్రామానికి చెందిన రాగం కిష్టయ్య బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పార్టీ సభ్యత్వం కలిగి ఇటీవల రోడ్డు ప్రమాదవశాత్తు మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ పరంగా ఇన్సూరెన్స్ చేసిన రెండు లక్షల రూపాయల చెక్కును కిష్టయ్య భార్య రాగం మీనాకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలి : శ్రీనివాస్

నవతెలంగాణ-నరసింహులపేట

మరిపెడ మండల కేంద్రంలో మహాత్మ గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పట్టుకొని చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నరసింహులపేట మండల కేంద్రంలో ఆదివారం ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి పనులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరరావు, సంతోష్, విక్రమ్, మాశెట్టి వెంకన్న, ఉమ్మడి నాగేశ్వరరావు, ఇమ్మడి మహేష్, ఇమ్మడి శంకరావ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి

బీఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షులు రమేష్



నవతెలంగాణ-నరసింహులపేట

బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల యూత్ మాజీ అధ్యక్షుడు బండి రమేష్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వస్త్రం తండా పోయే దారిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రెడ్యా నాయక్ శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని కొంతమంది దుండగులు ధ్వంసం చేశారని ఆయన పేర్కొన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులు ప్రతిపక్షాలు ఓర్వలేక శిలాఫలకం ధ్వంసం చేశారని ఆయన అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎవరు ఎన్ని కుట్రలు పెట్టుకున్న వచ్చే ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో అధిక మెజార్టీతో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి : సీపీఐ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ పట్టణ ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గాలు పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నీటి మూటలు అయ్యాయన్నారు. మండల కేంద్రంలో చినుకు పడితే చాలు రోడ్లపై ఉన్న గుంతలలో నీరు చేరడం వలన రోడ్లు ప్రమాదకరంగా మారాయన్నారు. దీంతో పాదాచారులు, వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే రోడ్ల మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలను నివారించాలన్నారు. కుల, చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో చాలామంది అర్జీలు పెట్టుకోవడం జరిగిందని, అరకొర ఇవ్వకుండా అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలన్నారు. అగ్ని ప్రమాదాలను నివారించేందుకు మండల కేంద్రంలో అగ్నిమాపకేంద్రం ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోలేదని, ఇకనైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు స్పందించి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని, అసంపూర్తిగా వదిలేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ పూర్తి చేయాలని, బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో పట్టణ సమస్యలపై ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాసు సాయిచరణ్, వడ్డెబోయిన లక్ష్మీ నరసయ్య, పిన్నోజు బాలాచారి, లైసెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం జిల్లా సదస్సు కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మహబూబాబాద్ జిల్లా సదస్సులు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య, జిల్లా నాయకులు నలుగురి రామలింగం పిలుపు నిచ్చారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాలతోనే ఇస్త్రీ చేసే వృత్తిదారులకు ఉచిత విద్యుత్ పథకం సాధించడం జరిగిందని, పోరాటాల ఫలితంగానే బీసీ కార్పొరేషన్ రుణాలు రజక వృత్తిదారులందరికీ ఇవ్వమని కోరగా సుమారు లక్ష మంది ఆన్లైన్ దరఖాస్తు చేసుకోగా వారందరికీ లక్ష రూపాయల రుణం మంజూరి చేయాలని అన్నారు. ఈనెల21 శుక్రవారం రోజు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్న తిరుమలఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏదునూరి మదర్, మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్‌లు హాజరై సమస్యలపై ప్రసంగిస్తారని ఈ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మల సోమయ్య, పొడగంటి శేఖర్, చింతల సందీప్, రాజు, వెంకన్న, లొంక యాకయ్య, శ్రీకాంత్, పైండ్ల మనోజ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



బేడ బుడగ జంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూరు

బేడ బుడగ జంగాల సామాజిక వర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం హన్మకొండలో బేడ బుడగ జంగాల సంఘ నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దానిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తొర్రూరులోని అన్నారం రోడ్డులో 1.10 ఎకరాల స్థలం ఫంక్షన్‌హాల్ నిమిత్తం కేటాయిస్తున్నట్లు, నిర్మాణానికై రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్, దళిత బంధు పథకం ఎంపికలో బేడ బుడగ జంగాల సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.అనంతరం ఎంపీపీ అంజయ్యకు మంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, బీఆర్ఎస్ హయాంలో అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని గుర్తు చేశారు.ఎస్సీ నివాస గృహాలకు గతంలో 50 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా సరఫరా చేస్తుండగా తెలంగాణ ప్రభుత్వం 101 యూనిట్లకు పెంచిందన్నారు. దళితుల సముద్ధరణ, ఆర్థిక సాధికారతే లక్ష్యంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ రూపకల్పన చేసి దళితబంధు పథకం అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. సమాజంలోని ఏ ఒక్కరూ నిరాదరణకు గురికాకూడదని, ప్రతి వ్యక్తికీ సమాన హక్కులు ఉండాలన్నారు. ఆత్మగౌరవంతో జీవించాలని, సంపదలో వాటా దక్కాలని, ఇది అంబేద్కర్ స్వప్నమన్నారు.ఆయన ఆశయాల సాధన దిశలోనే తెలంగాణ సర్కారు ముందుకు సాగుతున్నదన్నారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,రైతుబంధు సమితి జిల్లా సభ్యులు కిషోర్ రెడ్డి, కౌన్సిలర్లు తూర్పాటి సంగీత రవి, పెర్ల యమునా జంపన్న, నాయకులు అర్జున్ రాజు, కిన్నెర పాండు, గంధం గోపాల్,చార్ల కృష్ణ, తూర్పాటి నాగరాజు, తూర్పాటి నీలేష్, సిరిపాటి లక్ష్మణ్, కిన్నెర గురవయ్య కిన్నెర సతీష్, తూర్పాటి సతీష్, తూర్పాటి సామెల్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌కు వినతి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని మల్కాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న దుర్గా మాత ఆలయంలో త్రాగునీటి వసతి కల్పించాలని కోరుతూ మండల ఇంచార్జీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలేపల్లి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఛైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డిని ఆదివారం గ్రామ యువకులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన జెడ్పీ చైర్మన్ తక్షణమే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రజావసరాల నిమిత్తం సమాచారం ఇస్తే తప్పక సమస్యల పరిష్కారానికితన వంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో యువకులు నామోజు అశోక్, సన్నీ, కుమార్, అరుణ్, హరీష్, కోడం సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను... అవమానిస్తే సహించేది లేదు

జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు



మా నాయకుడు మహబూబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్‌ని అవమానపరిచే విధంగా ఎవరు మాట్లాడిన సహించేది లేదని జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ నాయకుడు ఆకుల జగ్గయ్య అన్నారు. మండలంలోని మదనతోర్తి క్రాస్ రోడ్ వద్ద వారు మాట్లాడుతూ మా నాయకుడైన మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ గెలిచిన పది సంవత్సరాలు నుంచి నియోజకవర్గాన్ని బంగారు నియోజకవర్గంగా మార్చడానికి నిరంతరం కృషి చేస్తున్నాడని, ఎవరి సమస్య వచ్చినా తన సమస్య భావించి నిరంతరం నియోజకవర్గంలోనే పర్యటిస్తున్నాడన్నారు. అతనిపై నిందలు వేసిన ఆరోపణలు చేసిన ఊరుకునేది లేదన్నారు. అసమ్మతి అంటూ తోటలో సమావేశం పెడుతున్నామని, పార్టీ అభివృద్ధికి తోడ్పడుతామని అనడం ఇది సరైనది కాదన్నారు. పార్టీ అభివృద్ధి కోసం పాటుపడితే గ్రామాలలో లేదా మండల హెడ్ కోటర్‌లో సమావేశాలు పెట్టాలి తప్ప రహస్యంగా దొంగతనంగా తోటలో పెట్టడం సరైనది కాదన్నారు. శంకర్ నాయక్ మళ్ళీ టికెట్ రావాలి అతనే గెలవాలి మళ్లీ ఎమ్మెల్యేగా కొనసాగాలి అంటూ నినాదాలు చేస్తూ కార్యకర్తలు కేరింతలు కొట్టారు. కానీ ఈ మామిడి తోటలో సమావేశమైన నాయకులు ఎమ్మెల్యే ఎన్నికల్లో కానీ జెడ్పీటీసీ ఎన్నికల్లో కానీ ఎంపీటీసీ ఎన్నికల్లో కానీ వీరుపార్టీకి ఓటు వేసిన వారు ఇందులో లేరని కనీసం సభ్యత్వం వారు తీసుకున్న వాళ్ళు కూడా లేకుండా ఉండి పార్టీ పరువు తీయడం కోసమే తప్ప పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తులు లేరన్నారు. ఇలా పార్టీని మభ్య పెడుతూ వాళ్ళ కాలక్షేపం చేస్తూ దొంగ రాజకీయం చేస్తే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో శ్రీరామగిరి పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, సర్పంచులు కొమ్ము అనిల్, వీరన్న, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కాసు వెంకటేశ్వర్ రెడ్డి, ఆలేరు ఉప సర్పంచ్ షరీఫ్, నాయకులు బండారి శ్రీనివాస్ రెడ్డి, అశోక్, అశ్విని, గణేష్, ఎడ్ల మహేష్, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కొత్త అభ్యర్థికి టికెట్ ఇవ్వాలి

శంకర్ నాయక్ వద్దు కొత్త అభ్యర్థి ముద్దు - వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్

నవతెలంగాణ-నెల్లికుదురు



మహబూబాబాద్ నియోజకవర్గానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులను గుర్తించి కొత్త అభ్యర్థికి బిఆర్ఎస్ పార్టీ తరఫున టికెట్ ఇవ్వాలని మండల వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, మునిగలవీడు మాజీ సర్పంచ్ పట్నం శెట్టి నాగరాజు, తూర్పు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రేస్ ఎంకన్న అన్నారు. మండలాల్లోని మదనతూర్తి క్రాస్ రోడ్డు దగ్గర ఉన్న మామిడి తోటలో మునిగల వీడు మాజీ సర్పంచ్ పట్నం శెట్టి నాగరాజు ఆధ్వర్యంలో అసమతి వర్గ నేతల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటగా మహబూబాద్ నియోజకవర్గంలో పిఆర్‌పిలో పనిచేస్తున్న వ్యక్తి శంకర్ నాయక్ నిలబడితే తెలంగాణ సెంటిమెంటు మీద శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని కెసిఆర్ ప్రభుత్వం నిలబడేందుకు నియోజకవర్గ ప్రజలు అందులో నెల్లికుదురు మండల గ్రామాల ప్రజలం గెలిపించేందుకు కృషి చేశామన్నారు. రెండవసారి టికెట్ ఆయన తీసుకొచ్చుకుంటే కూడా పార్టీగెలవాలి ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో గెలిపించామన్నారు. ఇక మీరు చేసిన సేవలు చాలు మీరు తప్పుకోండి ఈ నియోజకవర్గంలో 10 సంవత్సరాల పాటు రెండుసార్ల ఎన్నికై చేసిన సేవలు చాలు అని అసమ్మతి నాయకులు అన్నారు. ఇక మూడవ సారైనా పార్టీలో పని చేసుకుంటూ ఎస్టీ రిజర్వేషన్లు ఉద్యమకారులుగా ఉంటూ పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తులను గుర్తించి వారికి టికెట్ ఇచ్చి న్యాయం చేయాలన్నారు. శంకర్ నాయక్ ఈసారి నువ్వు తప్పుకో... నూతన అభ్యర్థికి అవకాశం ఇవ్వాలంటూ... ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. శంకర్ నాయక్ మాకు ఇలాంటి పంచాయితీ లేదని తేల్చి చెప్పారు. గ్రూపు రాజకీయాలు వద్దు అనుకుంటూ తానే ఇటీవల ఎంపీని ఎమ్మెల్సీని మంత్రిని కాదని తన సొంతంగా పార్టీ కార్యకర్తల సమావేశానికి పిలవకుండా తానే ఎలా పెట్టి గ్రూపు రాజకీయం చేస్తున్నాడని అన్నారు. మేము గ్రూపులం కాదు పార్టీ నాయకులు అని పార్టీ అభివృద్ధి కోసమే కృషి చేస్తున్నామన్నారు. మేము టిఆర్ఎస్ పార్టీని బలపరిచేందుకే నాయకులు అంతా ఏకమై రాబోయే ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకునేందుకు సమావేశం నిర్వహించుకుంటే ఆ ఎమ్మెల్యే అన్న జోల కొంత మంది వచ్చి సమావేశాన్ని భగ్నం చేసింది కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొప్పు శ్రీను, గండురాజు, కొత్తపెల్లి రాములు, దయ సొపాలయ, బోడ ఉపేందర్, పోతరాజు వెంకన్న, యాకయ్య, దాసరి ప్రకాష్, గజ్జల వినోద్ రెడ్డి, గంజి శ్రీను, గుబ్బలి మైబ వెంకటరెడ్డి, గోపగాని యాకన్న, ఎడమల రామచంద్రారెడ్డి, మహేందర్, డేగల పెద్ద వెంకన్న, బూర్గుల అశోక్, బాలాజీ కొంతమంది నాయకులు పాల్గొన్నారు.

గొడవలు జరగకుండా పోలీసుల బందోబస్తు

మండలంలోని మామిడి తోటలో అధ్యక్షతన సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం జరుగుతున్న తెలు సుకోవడానికి కొంతమంది కార్యకర్తలు, ఎమ్మెల్యే వర్గీ యులు జడ్పిటిసి మేకల శ్రీనివాస్ రెడ్డి వర్గీలు ఒక్కసారే వీర గ్రామాల నుండి మదన పూర్తి క్రాస్ రోడ్ వరకు చేరుకోగా వీరి మధ్య అల్లరి అవుతుందని గొడవలు కాకుండా ఉండేందుకు పోలీసు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ తన సిబ్బందితో అక్కడ చేరుకొని రెండు వర్గాలకు గొడవలు జరగకుండా చూశారు.

సోషల్ వెల్ఫేర్ స్కూల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-జనగామ

విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పట్టణ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలను ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి పరిశీలించారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు కన్నులు ఎరుపు రంగు ఉండి గత వారం రోజులుగా నొప్పితో బాపడుతున్నా కనీసంస్కూల్ యాజమాన్యం బయట రాకుండా విద్యార్థులకు భయం కల్పించి నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. గత సంవత్సరంన్నర క్రితం అధికారుల నిర్లక్ష్యంతో ఒక విద్యార్థి ఈతకి వెళ్లి చనిపోయారని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి స్కూల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వికాస్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డీసీసీ జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుక



నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మురళి నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయనీ సత్యపాల్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి మిఠాయిలు పంచి పేదలకు పాలను పంపిణీ చేశారు. అనంతరం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పేదల కోసం జన్నారెడ్డి కుటుంబం ఎన్నేళ్లు ఎంతగానో కృషి చేసిందన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే వ్యక్తి జన్నారెడ్డి కుటుంబమేనన్నారు. దానిలో భాగంగానే నియోజకవర్గ కాంగ్రెస్ కంచుకోటగా తయారైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ కంచుకోటని జిల్లా అధ్యక్షుని సహకారంతో జండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, జిల్లా స్థాయిలో జెండా ఎగరేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని, ఏ ఆపద వచ్చినా వారి సమస్యను పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మా రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, సతీష్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్, నాయకులు ఇట్టే దేవేందర్ రెడ్డి, పెనుమాల మల్లేశం, చెన్నబైన శ్రీనివాస్, భాస్కర్, వెంకట్ రెడ్డి, శ్రీను, నలబాస రామచంద్రు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



పోటీ కార్మికుల పనులు అడ్డుకున్న పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-గార్ల

పంచాయతీలలో పారిశుధ్య పనులు చేపడుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సంఘం రాష్ట్ర నాయకులు బండ్ల అప్పిరెడ్డిలు డిమాండ్ చేశారు. మండలంలోని ముల్కనూరు,పెద్ద కిష్టాపురం పంచాయతీలలో పోటీ కార్మికులను పెట్టి పనులు నిర్వహిస్తున్న సమాచారాన్ని తెలుసుకొని సమ్మెలో ఉన్న పంచాయతీ కార్మికులు, నాయకులు ఆదివారం పోటీల కార్మికుల చేస్తున్న పనులను అడ్డుకున్నారు. ఇక దశలో కార్మికుడు దస్తాగిరి ట్రాక్టర్‌ను అడ్డుకున్నాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 రోజులు నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పనులను అడ్డుకున్న వారిలో సీఐటీయూ జిల్లా నాయకులు యం.గిరిప్రసాద్,యూనియన్ నాయకులు పి.దాస్, దస్తగిరి, భద్రు, కిషన్, ఉపేందర్, రాజు, శ్రీను, కుమార్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకం

ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య



నవతెలంగాణ-తొర్రూరు

మండలాభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. ఎంపీపీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం డివిజన్ కేంద్రంలో యువత, అభిమానులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. డివిజన్ పరిధిలోని పెద్ద ముప్పారం గ్రామంలోని అమ్మ ఒడి అనాథాశ్రమంలో ఎంపీపీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ యువ నాయకుడు కిన్నెర సతీష్ ఆధ్వర్యంలో ఆశ్రమంలోని అనాథలకు బియ్యం, పండ్లు పంపిణీ చేసి, భోజనం అందజేశారు. అనంతరం డివిజన్ కేంద్రంలో 3, 4 వార్డుల కౌన్సిలర్లు తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపన్నల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. హనుమకొండలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మర్యాద పూర్వకంగా కలువగా ఎంపీపీ అంజయ్యకు మంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో జన్మదినాలు ప్రత్యేకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ అంకూస్, మడిపల్లి ఉపసర్పంచ్ నలుగురి రామలింగం,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యాదగిరి నాయక్,సిరి హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ సురేష్,బీఆర్ఎస్ యూత్ నాయకులు తూర్పాటి నీలేష్,తూర్పాటి సామెల్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

రేషన్ డీలర్ మృతి



నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన రేషన్ షాప్ మూడవ డీలర్ షేక్ మహబూబ్ బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆదివారం మధ్యాహ్నం హైదరాబాదులో నువ్వు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన మృతి పట్ల రెవెన్యూ సిబ్బంది, డీలర్లు ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. 50సంవత్సరాలుగా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాడు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘము జనగామ జిల్లా ప్రతి సంవత్సరం వ్యాస పౌర్ణిమ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించుట జరుగుతుంది. బచ్చన్నపేట మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బి. పృథ్వీరాజ్ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ కట్కూర్‌ను డిఇఓ రాము, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎస్ రెడ్డి సన్మానించారు.

తపస్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



నవతెలంగాణ-పాలకుర్తి

సమాజానికి ఉపాధ్యాయులే దిక్సూచి అని ఎమ్మెల్సీ ఏవీఎస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము నాయక్ అన్నారు. తపస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.పాలకుర్తి మండలంలోని చెన్నూరు ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ మీడియం పనిచేస్తున్న మరియా జతత, రాఘవపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న వి. శకుంతల, కూటికంటి శ్రీనివాస్, పిఈటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నూర్, లావుడియా కిషన్ సిఆర్‌పిలను గురుపూజోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారని రవికుమార్ తెలిపారు. సన్మానగ్రహీతలను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

అర్చక, ఉద్యోగుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి : డీవీఆర్ శర్మ

నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 21న జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లి పుణ్యక్షేత్రంలో జరిగే అర్చక, ఉద్యోగుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ అర్చక ఉద్యోగులను కోరారు. రాష్ట్రస్థాయి అర్చక ఉద్యోగుల రాష్ట్ర సదస్సుకు హాజరు కావాలని కోరుతూ టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్‌ను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివిఆర్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం జరిగే రాష్ట్రస్థాయి సదస్సును అర్చక ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అభిలాష్ శర్మతోపాటు అర్చక ఉద్యోగులు పాల్గొన్నారు.



ఐకమత్యంతో ముందుకు సాగాలి

మున్నూరు కాపు సంఘం డివిజన్ అధ్యక్షుడు జలగం శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూరు

మున్నూరు కాపు సంఘం బాధ్యులు ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు జలగం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తొర్రూరు పాటిమీద దేవాలయంలో మున్నూరు కాపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు సంఘం బలోపేతం కార్యాచరణ తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. కాపులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించుకోవచ్చు అని, కాపుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, కాపు బిడ్డలంతా రైతు బిడ్డలన్నారు. ఈనెల23వ తారీకు ఆదివారం రోజున మున్నూరు కాపు నూతన కమిటీని ఎన్నుకొనుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పు తిరుమలయ్య, ఆకుల పుల్లయ్య, కొమ్ము దేవేందర్, మూల చంద్రశేఖర్, గడల శ్రీనివాస్, సలుగు నాగన్న, సలుగు నరసయ్య, ఆకుతోట యాకన్న, గాండ్ల వెంకన్న, మారుపెల్లి రవికుమార్, సుకన్య, పాలిశెట్టి శ్రీనివాసరావు, జలకం శివకుమార్, జలకం నవీన్, బల్లకారి సోమయ్య, మలిశెట్టి యాకయ్య, పుప్పాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా సీఎం కేసీఆర్

జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సంపత్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ఆర్థికంగా తోడ్పాటునందిస్తు, అనేక సంక్షేమ పథకాలను వారి పేరున అమలు చేస్తూ, కంటికి రెప్పలా కాపాడుకుంటూ అండగా నిలుస్తున్న మహనీయుడు సీఎం కేసీఆర్ అని జిల్లా పరిషత్ ఛైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అన్నారు. ఆదివారం చిల్పూర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ముఖ్యంగా మల్కాపూర్ గ్రామంలో గంగ, జమున, క్రిష్ణవేణి గ్రామైఖ్య మహిళా సంఘాల భూమి పూజ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలను గౌరవించడంలో యావత్ దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలుస్తున్నదన్నారు. మహిళా దినోత్సవ కానుకగా ఇటీవలే మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద వడ్డీ లేని రుణాలను అందజేసినట్లు తెలిపారు. వేంకటేశ్వరపల్లి గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో జెడ్పీ నిధులతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. కొండాపూర్ గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. లింగంపల్లి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో గెలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, బిఆర్ఎస్ కో ఆర్డినేటర్ పోలేపల్లి రంజిత్ రెడ్డి, సర్పంచులు లొడెం రజిత రవీందర్,కొంగరి రవి, గ్రామ శాఖా అధ్యక్షుడు వెన్నం మాధవరెడ్డి, ఉప సర్పంచ్ బబ్బుల వంశీ, ఎంపిటిసి మునిపల్లి సుధాకర్, సతీష్, దిలీప్, ప్రజాప్రతి నిధులు, మహిళ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు చేపడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. జిల్లాలోని సర్వేనెంబర్ 551 బాబా గుట్ట ప్రాంతంలోని అసైన్డ్ ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విఎన్ఆర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో.. మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-సంగెం



మండలంలోని మొంద్రాయి గ్రామంలో విఎన్ఆర్ హాస్పిటల్స్ గంగదేవిపల్లి ఆధ్వర్యంలో ఉచిత మెగావైద్య శిబిరం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విఎన్ఆర్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ పిఎం జయుడు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అన్ని సౌకర్యాలతో కూడిన ఆసుపత్రిని నెలకొల్పి గ్రామీణ ప్రాంతప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసి బీపీ, షుగర్, ఇతర టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ గూడ కుమారస్వామి, డాక్టర్లు అర్పిత్, ప్రమోద్, ఉషోదయ పాఠశాల కరస్పాండెంట్ బి.మాధ విరెడ్డి, హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

నవతెలంగాణ-మట్టెవాడ



ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల పేరుతో జరుగుతున్న దోపిడీ అరికట్టాలనీ భారత జాగృతి ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మడిపల్లి సుశీల్ గౌడ్ కోరారు. భారత జాగృతి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ కోట శ్రీవాత్సవకు వినతి పత్రం ను అందజేశారు. వారి విజ్ఞప్తికి అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. తనిఖీలు చేపట్టేలా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

ఉద్యమకారుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ

అండగా ఉంటానని భరోసా



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ ఉద్యమకారుడు మహమ్మద్ బాబుమియా ఇంటిపై బీఆర్ఎస్ నాయకులు దాడి చేసిన విషయం తెలుసుకున్న తెలంగాణ తొలి శాసనసభ మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హుటాహుటిన హైదరాబాద్ నుంచి ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు బాబుమియా(చిరు) ఇంటికి చేరుకొని విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామానికి చెందిన మహమ్మద్ బాబుమియ ఇంటిపై శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ నాయకులు దాడి చేసిన విషయం ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకుపోతానని నీకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని బాబుమియాకు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి భరోసానిచ్చారు. ఉద్యమకారుని ఇంటిపై దాడి చేయడంపై ఎవరు సమర్ధరించరని ఎమ్మెల్సీ అన్నారు. ఎవరైనా భౌతిక దాడులు చేయడం సరైన పద్ధతి కాదని నీకు నీకుటుంబానికి నేను అండగా ఉంటానని మధుసూదనాచారి భరోసానిచ్చారు. ఎమ్మెల్సీతో పాటు తెలంగాణ ఉద్యమకారులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

శాయంపేటలో:

మండలంలోని కొప్పుల, పెద్దకొడపాక గ్రామాలకు చెందిన గుండారపు రాజక్క, తడక కొమురయ్య, మంద సమ్మయ్యలు ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి సందర్శించి మృతుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గుర్రం రవీందర్, పీఏసీఎస్ఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, పరకాల ఏఎంసీ మాజీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, నాయకులు జలుగూరి రవీందర్, బుర్ర విజయ్, సమ్మిరెడ్డి, గౌస్, పృథ్వి, సంజీవరావు, రాకేష్ పాల్గొన్నారు.

ఈనెల 23న డ్రగ్స్ఇన్సపెక్టర్ ఉద్యోగాల అవగాహన సదస్సు



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

ఈనెల 23వ తేదీన కేంద్ర డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఉద్యోగుల కొరకు తెలంగాణ డ్రగ్ కంట్రోలర్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఐపిజిఏ), పల్లవి బానోతు మెమోరియల్ ట్రస్ట్ వారు సంయుక్తంగా కేంద్ర డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఉద్యోగుల కొరకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారని ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ గాదె సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దీనిని బీఫార్మసీ పూర్తి చేసుకున్న పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని యూనివర్సిటీ లో ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యకమానికి ముఖ్యఅతిథిగా డ్రగ్ కంట్రోలర్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు కోటేశ్వరరావు ఫార్మసీ కళాశాలను సందర్శించిన సందర్భంగా ఈవిధంగాతెలియజేశారు. డ్రగ్స్ కాస్మోటిక్ ఆక్ట్ ను డ్రగ్స్ కాస్మోటిక్, మెడికల్ డివైజెస్‌గా మార్పు చేయడానికి కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకోబోతుందని కొత్త డ్రగ్స్ మెడికల్ డివైసెస్ కాస్మోటిక్ 2022 బిల్లును త్వరలో లోక్ సభలో ప్రవేశపెట్ట పోతుందని, ఈ బిల్లు లోకసభ ఆమోదం తెలిపిన తర్వాత డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ మెడికల్ డివైసెస్ కు వేరువేరుగా లైసెన్సింగ్ అథారిటీ డ్రగ్ కంట్రోలర్ జనరల్ అడ్మినిస్ట్రేషన్‌ను నియమించనున్నట్లు తెలిసింది. మొత్తం విభాగానికి ఒక సివిల్ సర్వీస్ అధికారిని ముఖ్య కార్యదర్శిగా నియమించే అవకాశం ఉందని బిల్లు ఆమోదం తెలిపిన వెంటనే సుమారు 400 వరకు డ్రగ్ ఇన్స్పెక్టర్ మెడికల్ డివైసెస్ ఉద్యోగులాకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని ఇండియన్ ఫార్మాస్యూటికల్ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్(ఐ.పి.జి.ఏ) తెలంగాణ రాష్ట్ర బ్రాంచ్ ప్రెసిడెంట్ డ్రగ్ కంట్రోలర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు జి కోటేశ్వరరావు తెలిపారు. ఈనెల 23వ తేదీన కేంద్ర డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాల కోసం అవగాహన సదస్సు ఆన్‌లైన్ వెబ్నర్ ద్వారా తెలంగాణ డ్రగ్స్ కంట్రోలర్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ పల్లవి బానోత్ మెమోరియల్ ట్రస్ట్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. దీనికి వక్తలుగా అధికారి ఏ.మణికందన్, ఐఏఎస్,ఇండియా డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ డా.రామ్ కిషన్ ఆన్‌లైన్‌లో హాజరు అవుతారని తెలిపారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ గాదె సమ్మయ్య కోటేశ్వరరావుని బుద్ధుని చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో సన్మానించారు. ఈనెల 23వ తేదీన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇప్పటి నుండే పరీక్షల కోసం సిద్ధం కావాలని తెలియజేశారు. ఈసన్మాన కార్యక్రమంలో డాక్టర్ జైపాల్‌రెడ్డి, బిఎస్ఎఫ్ కెయూ ఇంచార్జి బొట్ల మనోహర్ వినయ్‌కుమార్, ఫ్లిఘ్నేశ్వర్, తిరుపతి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థలో1998-1999 టిటిసి బ్యాచ్ విద్యార్థులు 25 సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా 98-99 సంవత్సరంలో జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ప్రిన్సిపాల్ గా పనిచేసి రిటైర్ అయిన జగన్మోహన్‌రావు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం విడిపోయిన మిత్రులు మళ్లీ కలవడం సంతోషంగా ఉందని తెలిపారు. తమ దగ్గర విద్యాబుద్దులు నేర్చుకున్న విద్యార్థులే నేడు ఉపాధ్యాయులై విద్యార్థులకు పాఠాలు నేర్పిస్తుంటే సంతోషంతో మనసు ఉప్పొంగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయుడు శ్రీరామ్ శ్రీనివాస్ మాట్లాడుతూ 98-99 సంవత్సరంలో కలిసి శిక్షణ తీసుకున్న తాము ఇప్పటికీ కళాశాల జ్ఞాపకాలు మదిలో నిండి ఉన్నాయని, ఆనాటి మిత్రులను మళ్ళీ కలవడం సంతోషంగా ఉందన్నారు. ఈఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మధురానుభూతి పొందామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శ్రీనివాస్, భిక్షపతి, గోశిక పరశురాం, రవికాంతరావు, సునీత, గీత, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

దళిత నియోజకవర్గంలో దొరల పెత్తనం

ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట నియోజక వర్గంలో ఇప్పటికీ దొరల పెత్తనం కొనసాగుతుందని, ఒక దళిత బిడ్డకు పుట్టిన ఎమ్మెల్యే కూడా దొరలను ప్రోత్సహిస్తున్నారని టీడీపీ వర్ధన్నపేట నియోజక వర్గం ఇంచార్జీ చాడ మరియాసురేఖ అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆమె సందర్శించి నిరసన దీక్ష కేంద్రం నుండి నేరుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా బయలుదేరి భిక్షాటన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం దీక్షా శిబిరాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ చాడ మరియాసురేఖ సందర్శించి దీక్ష చేపట్టిన ఉద్యోగ కార్మికులకు మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా మరియా సురేఖ మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గ్రామపంచాయతీ ఉద్యోగులు చేపట్టిన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల లను పర్మనెంట్ చేసి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులుగా ఎస్సీ, ఎస్టీ బీసీలు మాత్రమే పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత కొద్దిపాటి జీతాలు పెంచి పని భారం పెంచారని, ఉద్యోగుల శ్రమ దోపిడీ చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలోనే వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, ప్రజలకు ప్రభుత్వ సేవలు సత్వరమే అందడానికి మండల వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రతి మండలానికి తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని మరియాసురేఖ అన్నారు. పేద దళితులను గుర్తించి భూ పంపిణీ చేసిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీకే దక్కిందని నేడు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. నియోజకవర్గంలో ఉద్యమాలలో పాల్గొన్న వారిని పక్కన పెట్టి ప్రక్క నియోజకవర్గము నుండి అరూరి రమేష్ ను తీసుకువచ్చి టికెట్ ఇచ్చిన సందర్భంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తే, బండ బూతులు తిడుతున్నాడని, గతంలో కూడా అయినవోలు మండలం పెరుమండ్లగూడానికి చెందిన రైతులు తమ భూములు కోల్పోతున్నామని స్థానిక ఎమ్మెల్యే కదా అని చెప్పుకోవడానికి వస్తే మమ్మల్ని నిలదీస్తావా అనే అక్కసుతో వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించుటకు ఉసికొల్పాడని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి చెందిన ఉద్యమకారునికి టికెట్ ఇవ్వాలని ప్రక్కన నియోజకవర్గం నుండి వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించినందుకు, నియోజకవర్గ ప్రజలను బండ బూతులు తిట్టినందుకు, నియోజకవర్గ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ధర్నా చేపట్టిన గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు మండల జేఏసీ గౌరవ అధ్యక్షులు దొమ్మటి వెంకన్న, అధ్యక్షులు నకిరేకంటి రామచంద్రు, వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు, టిడిపి మండల అధ్యక్షుడు మాదాసి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదవ యుద్ధ భేరిని జయప్రదం చేయండి



యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్‌యాదవ్ పిలుపు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాజకీయాల్లో యాదవుల వాటాను డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ లో జరుగు యాదవ యుద్ధ బేరిని జయప్రదం చేయాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్ యాదవ్ పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రం వడ్డెపెల్లి శ్రీనగర్ కాలనీలో ఉమ్మడి వరంగల్ జిల్లా యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షులు తుత్తురు రవియాదవ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో సామాజిక ఉద్యమాలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో యాదవ జనాభా దామాషా ప్రకారం సకల సామాజిక రంగాలతో పాటు రాజకీయాల్లో వాటా కోసం యాదవులు ఐక్యంగా పోరాడిన నాడే సాధించుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ బనుక సిద్ధిరాజ్‌యాదవ్‌ మాట్లాడుతూ యాదవ యుద్ధభేరికి యాదవులు లక్షలాదిగా తరలివచ్చి యాదవ హక్కులపై గర్జించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు యాదవ ఉపకులాలకు 22 ఎమ్మెల్యే, 7 ఎమ్మెల్సీ, 5 ఎంపి సీట్లు ఇవ్వాలని, జనగణనలో కులగణన వెంటనే చేపట్టాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రాష్ట్ర బడ్జెట్‌లో యాదవులకు 18 శాతం నిధులు కేటాయించాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలని, యాదవులు, యాదవ ఉపకులాలకు ఎస్ఎస్‌టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యాదవ సంఘాలు ఒకే వేదికపై వచ్చి క్రమశిక్షణతో బలమైన రాజకీయ శక్తిగా మారాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా యాదవ లీగల్ సెల్ కన్వీనర్ ఈదుల మల్లయ్య యాదవ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గిరబోయిన రాజయ్య యాదవ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లబోయిన కిషోర్ యాదవ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మేకల సంపత్ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక జనగాం జిల్లా అధ్యక్షులు తోటకూరి పాండు కృష్ణయాదవ్, సిఐటియు హనుమకొండ ఇన్‌ఛార్జ్ వేల్పుల సారంగపాణియాదవ్, నర్సంపేట ఇంచార్జి ఆబోతు రాజుయాదవ్, జిల్లా నాయకులు నూనె సుధాకర్‌యాదవ్, బుట్టి శ్యామ్‌యాదవ్, పలివెల్పుల నాగరాజు యాదవ్, మారబోయిన సమ్మయ్య, పోతరబోయిన అంకూష్, జల్లెల్ల కష్ణమూర్తి యాదవ్, పాక శ్రీనివాస్ యాదవ్, పర్వతాలుయాదవ్, సురేష్ యాదవ్, కోటి యాదవ్, రాజేష్ యాదవ్, ఆవుల అనిల్‌యాదవ్, రాజయ్య యాదవ్, దాడి మల్లయ్య యాదవ్, లింగమూర్తి యాదవ్, వీరయ్య యాదవ్, న్యాయవాదులు సల్ల కుమార్ యాదవ్, బొమ్మగాని అనిల్, ఓదెలు పోతారాజు అశోక్, భిక్షపతి, సంపత్, విజయ్‌వర్ధన్, శ్రావణ్ తదితరులు పాల్గొని యుద్ధభేరీ విజయవంతం కోసం సలహాలు సూచనలు ఇచ్చారు.

ఉద్యమకారులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం: ఇనుగాల

ప్రభుత్వం రాగానే నెలకు రూ.25వేల గౌరవ పెన్షన్

నవతెలంగాణ-ఆత్మకూర్



స్వరాష్ట్రం కోసం అన్ని వర్గాలను ఏకం చేసే ప్రాణ త్యాగాలకు సిద్ధపడి ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఉద్యమకారులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆత్మకూర్ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు ఎండి.బాబు మియాని శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని ఖండించారు. రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిదేళ్లయినా ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా తగిన గౌరవం, ఆదరణ లేక కుమిలి పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన ఉద్యమ అమరవీరులుగా గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు కుటుంబంలో ఒకరికి నెలకు రూ.25 వేలు అమరవీరుల గౌరవ పెన్షన్ అందించి, ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులపై నమోదైన కేసులను ఎత్తివేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే జూన్ 2న తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు అందజేస్తామని తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలో మరణించిన కుటుం బాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఇనగాల వెంకట్రాంరెడ్డి వెంట పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంపీటీసీ బీరం రజినీకర్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కోడెపాక కుమారస్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి మహిపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చిదిరాల శ్రీనివాస్ రెడ్డి, గుడెప్పాడు గ్రామ కమిటీ అధ్యక్షులు కే.రఘుపతి, మాజీ సర్పంచ్ భిక్షపతి, మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కమలుద్దీన్, మండల యూత్ నాయకులు కే.మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా..

దాస్యంకు జంగా సవాల్



నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని దళితులందరికీ దళిత బంధు, బీసీ లకు బీసీబందు మంజూరు చేస్తే పోటీ నుంచి వైదొలుగుతానని స్థానిక సభ్యునికి సవాల్ చేస్తున్నానని, ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని ప్రజలు ఆదరించి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మాజీ డీసీసీబీ చైర్మన్ జంగారాఘవరెడ్డి అన్నారు. 62వ డివిజన్‌లో బ్లాక్, బూత్ కమిటీల సమావేశం డివిజన్ కార్పొరేట్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జంగా రాఘవరెడ్డి హాజరై మాట్లాడుతూ కాజీపేట ప్రాంతంలో మౌలిక వసతులు అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన దళితబంధు పథకాన్ని ఎమ్మెల్యే వారి అనుచరులకు మాత్రమే ఇస్తున్నారని, నిజమైన లబ్ధిదారులకు ఇవ్వడం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న బీసీలందరికీ లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించకుండా మోసం చేస్తు హామీలను నెరవేర్చకుండా మాయమాటలతో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని, కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా బీఆర్ఎస్, బీజేపీలు దొంగాట ఆడుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చుంచు చంద్రయ్య, అర్బన్ అధికార ప్రతినిధి గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, పిఏసిఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్య, సీనియర్ నాయకులు మాచర్ల జయకర్, దోమ రాజేందర్ రెడ్డి, మద్దేల శోభారాణి, నీలక్క, డివిజన్ అధ్యక్షులు మహిమూద్, దోమా మహేందర్ రెడ్డి, డివిజన్ యూత్ అధ్యక్షుడు రాడపక కిషన్, రవి కిరణ్, శేఖర్, యాసీన్, ప్రశాంత్, బొంద్యాలు తదితరులు పాల్గొన్నారు.

యూఎస్‌పీసీ దశలవారి పోరాట కార్యక్రమాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాట కార్యక్రమాలకు పిలుపునిస్తున్నట్లు యూపీఎస్‌పీసీ రాష్ట్ర కమిటీ నాయకులు కే సోమశేఖర్, కడారి భోగేశ్వర్ , అటుకుల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సుబేదారి ఉన్నత పాఠశాలలో పోరాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని, జూలై 1 నుంచి మధ్యంతర భృతి ప్రకటించాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులను షెడ్యూల్ ప్రకటించాలని ,317 జీవో అమలు వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, గురుకుల ఉపాధ్యాయులకు పరిటీ స్కేల్స్ అమలు చేయాలని, కేజీబీవీ, యు ఆర్ ఎస్, సమగ్ర శిక్ష కాంటాక్ట్ ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, అన్ని పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, తదితర 30 రకాల డిమాండ్ల పరిష్కారానికి దశల వారి పోరాట కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు తెలిపారు. తొలి దశల్లో ఈనెల 18 ,19 తేదీల్లో మండలాల్లో బైక్ ర్యాలీలు, ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో ర్యాలీలు, ధర్నాలు అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే సెప్టెంబర్ 1వతేదీన ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి సమస్యలు సాధించుకొనుటకు దశల వారి పోరాట కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈసందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈఆవిష్కరణ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ హనుమకొండ, వరంగల్ జిల్లాల బాధ్యులు తాటికాయల కుమార్, మనోజ్ కుమార్, సుదర్శనం, పెండెం రాజు, బద్దం వెంకటరెడ్డి , రఘువీర్, కే మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బుర్ర దేవేందర్ గౌడ్

నవతెలంగాణ-నడికూడ



గౌడ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు గట్టు రాంచంద్రరావు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు వంగ సదానందంగౌడ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా నడికూడ మండలం నర్సక్కపల్లె గ్రామానికి చెందిన బుర్ర దేవేందర్‌గౌడ్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈసందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా గౌడ కులస్తుల అభ్యున్నతి కోసం పని చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించి నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని తెలుపుతు గట్టు రాంచంద్రరావు, వంగ సదానందం గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

నెక్కొండలో పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ దాడులు

పోలీసుల అదుపులో 9 మంది పేకాటరాయుళ్లు

రూ.1.56 లక్షల నగదు, 8 సెల్‌ఫోన్లు, కారు స్వాధీనం



నవతెలంగాణ-నెక్కొండరూరల్

నెక్కొండలో పేకాట ఆడుతున్న ఓ ఇంటిపై పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. నెక్కొండలోని ఓ వ్యాపారి ఇంటిలో పేకాటాడుతున్న 9 మంది పేకాటరాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. టాస్క్‌ఫోర్స్ సీఐ వడ్డె నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... నెక్కొండలోని ఆర్.లక్ష్మారెడ్డి ఇంటిలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో అడిషినల్ డీసీపీ వైభవ్‌గైక్వాడ్, ఏసీపీ జితేందర్‌రెడ్డి ఆదేశాలతో శిబిరంపై టాస్క్‌ఫోర్స్ ఎస్సై లవన్‌కుమార్, నెక్కొండ ఎస్సై సీమపర్వీన్, సిబ్బందితో దాడిచేసినట్లు చెప్పారు. నెక్కొండకు చెందిన ఆర్.లక్ష్మారెడ్డి, డి.అశోక్, ఏ.రమేష్, టి.శ్రీనివాస్, జి.నరేందర్, వి.శ్రీనివాస్, ఎం.కనకరాజుతోపాటు ఖమ్మంకు చెందిన ఎస్.నరేష్, వరంగల్‌కు చెందిన జి.శ్రీకాంత్‌లు పేకాట ఆడుతూ దొరికనట్లు చెప్పారు. పేకాట శిబిరంలో రూ.1,56,780 నగదుతోపాటు ఎనిమిది సెల్‌ఫోన్లు, టిఎస్ 03 ఈఈ 1773 నెంబరు గల షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వడ్డె నరేష్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు, కారుతోపాటు పేకాటరాయుళ్లను కేసు నిమిత్తం నెక్కొండ పోలీస్‌స్టేషన్‌కు తరలించి అప్పగించారు. గతంలో పేకాట శిభిరంపై దాడి కేసు సంచలనం రేపిన క్రమంలో నేడు అదే రీతిలో పేకాట శిబిరంపై దాడితో నెక్కొండలో ప్రకంపనలు రేకెత్తుతున్నాయి.

యువతకు 4 వేల నిరుద్యోగ భృతి ప్రతిఏటా ఉద్యోగాలు కల్పిస్తాం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్

నవతెలంగాణ-ఆత్మకూర్/గీసుగొండ

రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యూత్ డిక్లరేషన్ అమలు చేసి యువతకు నెలకు 4 వేల నిరుద్యోగ భృతి, ప్రతి సంవత్సరం ఉద్యోగ నోటిఫికేషన్‌తో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ అన్నారు.ఆదివారం గీసుగొండ మండల కేంద్రంలో యూత్ మండల అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో యువతతో కలిసి 'ప్రతి గ్రామానికి యూత్ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్' కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ..సరూర్ నగర్ లో నిర్వహించిన యువ సంఘర్షణ సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ను పకడ్బందీగా రూపొందించి పకడ్బందీగా అమలు పరుస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తెలంగాణ అమరవీరులు ఏ ఆకాంక్షల కోసం ఉద్యోమం చేశారో ఆ లక్ష్యం నేరవేరలేదని ఆయన విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వంలో యూత్ డిక్లరేషన్ అమలు చేసి యువతను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, మండల కార్యదర్శి కూసం రమేష్, అభిలాష్ సంతోష్, నాగరాజు, రాము,శ్రీకాంత్, వినయ్, రాజు, మహేష్, పాషా, వినయ్ చంద్రారెడ్డి తదితర యూత్ నాయకులు పాల్గొన్నారు.

సీఐ రామకృష్ణను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూర్/గీసుగొండ

గీసుగొండ మండల స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ కురవాణి రామకృష్ణ ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలతో, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐ రామకృష్ణ వారితో మాట్లాడుతూ శాంతిభద్రతలకు సహకారం అందించాలని కోరగా పోలీస్ వారు చేపట్టే కార్యక్రమాలకు, శాంతిభద్రతలకు ఎల్లవేళలా సహకరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, మండల యూత్‌అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి సాయిలి ప్రభాకర్, జిల్లా నాయకులు చాడా కొవమురారెడ్డి, కార్యదర్శి కూసం రమేష్, అభిలాష్, ప్రశాంత్, వివిధ గ్రామాలకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కొల్లూరి యాకాంతంకు ఆదివారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, బూత్ కన్వీనర్ పోకల శంకర్ 25 కిలోల సన్నబియ్యం, శ్రీరామకష్ణ సేవా సమితి బాధ్యులు చిదురాల వేణుగోపాల్ 25 కిలోల సన్న బియ్యం, పర్వతగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గోనె సంపత్ 50 కిలోల సన్న బియ్యం అందించారు. ఈసందర్భంగా ఆర్థిక సాయం అందించిన వారిని, మృతుని సామాజిక వర్గానికి చెందిన పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కులపెద్దలు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో కనీస వసతులు కల్పించాలి

నవతెలంగాణ-నర్సంపేట



సంక్షేమ హాస్టళ్లలో కనీస వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఫైసా గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించింది. ఈసందర్భంగా అధ్వాన్నంగా ఉన్న మరుగుదొడ్లను, వసతి గదులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ.. వెంటనే అధికారులు హాస్టళ్లలోని సమస్యలను పరిష్కరించి మెరుగైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ఎమ్మెల్యే స్పందించి పరిష్కారం చూపాలన్నారు. లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

ఈకార్యక్రమంలో వినయ్, ప్రవీణ్, రాము, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహేష్ అగర్వాల్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-దేవరప్పుల



సామాజిక ధృక్పథంతో వివిధ రకాల సేవలు,గుడి గోపురాలకు, పేదలకు తన వంతు ఆర్థిక సహాయం అందజేస్తున్న రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ పుట్టిన రోజును అ సంఘం ప్రతినిధులు సీతారాంపురం అనాథవృద్ధ శరణాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం సందర్భంగా ఎంపీపీ బస్వ సావిత్రి చేతుల మీదుగా మూడు నెలల నిత్యావసర వస్తువులను అందజేశారు. వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బస్వ సావిత్రి మాట్లాడుతూ ఎంతో మంది రైతులకు లేగదూడలను అందజేస్తూ వివిధ సేవా కార్యక్రమాలను కొనియాడరు. ఈ కార్యక్రమంలో గోశాల తెలంగాణ గోశాల ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు కిరణ్, జిల్లా అధ్యక్షుడు గణేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు యాకుబ్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు భాస్కర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్,వివిధ గోశాలల ప్రతినిధులు రమేష్ అశోక్,మాంజా, వెంకన్న, రవి, రవీందర్, యాదగిరి, గోశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా స్నేహితులు

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రానికి చెందిన లోడంగి ఆంజనేయులు తేలు కాటుతో మృతి చెందగా కుటుంబానికి ఆసరాగా అతని 2006-07 సంవత్సరం పదవ తరగతి మిత్రులు లక్ష రూపాయలు కూతురు పై ఫిక్స్ డిపాజిట్ చేసి, క్వింటా బియ్యంను అందజేసి మానవత్వంను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కారుపోతుల నవీన్, ఎరుకల క్రాంతి, సలేంద్ర సోమశేఖర్, దులం నరేష్, రాజశేఖర్, యాకస్వామి, పుల్లిగిళ్ళ వెంకన్న,జక్కుల కుమార్, కారుపోతుల మహేష్, విక్రమ్, యాదగిరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత...

లోడంగి అంజనేయులు కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు ఏల సుందర్ పదివేల రూపాయలను అ కుటుంబాన్నికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోటకూరి రేణుక, ఉపసర్పంచ్ దశరథ, అనిల్, రాంచంద్రు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

పోచన్నపేట వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై బేచ్చన్నపేట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు డ్రైవర్ వద్ది కరుణాకర్ (22), ట్రాక్టర్ యొక్క ఓనరు బుర్రి భాస్కర్ గోపాల్ నగర్, ట్రాక్టర్లు ముందు బైక్ పై పైలట్‌గా ఉన్నటువంటి బుర్రి క్రాంతి, పిట్టల అజయ్‌లపై కేసు నమోదు చేసినట్లు, ట్రాక్టర్, బైక్‌ను సీజ్ చేసి చేసినట్లు తెలిపారు.

భారతదేశంలో తగ్గిన పేదరికం : అన్నావర్జుల సూర్యప్రకాశ్

నవతెలంగాణ-నరసింహులపేట

మహత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తర్వాత కేంద్రం ఇచ్చే నిధులతోనే పేదరికం తగ్గిందని పేర్కొన్నారు. దేశంలో41.5 కోట్లమంది పేదరికం నుండి బయటపడ్డారని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో పేర్కొన్నదని వివరించారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభ కలిగిన మన దేశం 2019-21 మధ్యకాలంలో గణనీయమైన పురోగతి సాధించిదనే విషయాన్ని ఐక్యరాజ్య సమితి తన నివేదికలో పొందు పరిచిందని చెప్పారు. 2005-06లో 51.5 శాతం ఉన్న పేదరికం 2019-21 నాటికి 16.4 శాతానికి తగ్గిందని ఎప్పటికైన సమర్థవంత మైన ఆర్థిక విశ్లేషణ పటిష్ట మైన ప్రభుత్వ విధానాలతో ఇంకా కొంతశాతం పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఈరోజు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తుందని రానున్న రోజులలో ప్రపంచంలో భారతదేశ అభివృద్ధి సంపద పరిపాలన అగ్రస్థానంలో ఉండగలదని అభిప్రాయపడ్డారు. ఇది కేవలం నీతి నిజాయితీ కరప్షన్స్ లేకుండా వారి స్వంత స్వార్థంకోసం కాకుండా దేశం కోసం రాష్ట్రంకోసం ప్రజల బాగు కోరుకునే నాయకత్వం వచ్చినప్పుడే ఇదిసాధ్యమవుతుందని బిజెపి సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్ ఆదివారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గూడూరు మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గత కొన్ని రోజుల నుండి సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి సంఘీబావం తెలిపి వారి డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అనంతరం వారికి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోల్లికొండ మధు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నరేష్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్, లక్ష్మీపురం సర్పంచ్ లింగ్య నాయక్, దామరవంచ ఎంపీటీసీ స్వాతి-రవి, పడమటితండా ఉపసర్పంచ్ బాలు నాయక్, మండల సీనియర్ నాయకులు పూజారి శంకర్, చీకటి శ్రీనివాస్, గడిల రమేష్, పాపారావు, మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు హెచ్చు శివ, మండల సుధాకర్, యూత్ నాయకులు నవీన్, నరేష్, కిషన్, సుదర్శన్, వివిధ గ్రామాల అధ్యక్షులు కిషన్ రెడ్డి,లక్ష్మీనారాయణ, బోజు, కారం లక్ష్మయ్య వేంకట్రం, కిషన్, కోట్టెం శ్రీను, తాటి శ్రీను, ఈరు తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే...

సమ్మె ఉధృతం చేస్తాం











నవతెలంగాణ-దేవరుప్పుల

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె 11వ రోజు చేరుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగులు గత 40 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో నిత్యం పారిశుద్ధ్య పనులు మంచినీటి సరఫరా తదితర అనేక పనులలో గ్రామాలను ఉంచుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవ చేస్తున్న గ్రామపంచాయతీల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అధికారులను పంపుతూ స్పెషల్ డ్రైవ్ పేరుతో గ్రామాలలో నాలుగు రోజులుగా కొత్తగా కార్మికులను పెట్టి పనులు చేయాలని, అధికారులను ఆదేశించడం జరిగినది అందుకు మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మండలంలో పంచాయతీ సిబ్బందికి ఎనిమిది నెలలుగా వేతనాలు లేవని, తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ముందు మా సమస్యలు పరిష్కరించకుండా గ్రామాలలో మేము చేసే పని ఇతరులతోటి చేయిస్తే అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మా పొట్ట మీద కొట్టొద్దు... ప్రభుత్వం పునరాలోచించాలి...

ఈనెల 18న ఎమ్మెల్యేల ఇంటిముందు ధర్నా, వినతిపత్రం,19న మండల కేంద్రాల్లో ప్రజాసంఘాలు సామాజిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం, 20న టెంట్ల వద్ద కుటుంబ సభ్యులతో నిరసన దీక్ష, 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా వినతిపత్రం సమర్పణ తదితర కార్యచరణ ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర జెఏసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మంచినీటి సరఫరా నిలుపుదల చేస్తామని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జెఏసి నాయకులతో చర్చలు జరిపి 51 జీవో సవరణ చేయాలని కోరారు. కార్మికుల పై వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎడవెల్లి వెంకట్ రెడ్డి, వారాల సోమరాజు, బానోతు సైదులు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పైండ్ల వెంకటరమణ, ఆరురి రాజు, ఉత్తెపు ఐలయ్య, పోరండ్ల వెంకన్న, ధరావత్ రమేష్, బెజ్జగం పరమేష్, పడమటింటి రామచంద్రు, ఎడవెల్లి సోమయ్య, మాచర్ల బిక్షపతి, చింతా రామచంద్రు, సీతారాం, జోగు సోమరాజు, చింత నరసింహ, చింత అశోక్ మోత్కూరు పరుశరాములు, ఉప్పలయ్య, కారుపోతుల శంకర్, జీపీ ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజ్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆదివారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 11వ రోజు దీక్ష శిబిరాన్ని కారోబార్ బాల్య నాయక్ ఆధ్వర్యంలో సమ్మెను ప్రారంభించిన సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్రామాలలో చెత్తాచెదారంతో మురికి కాలువలు నిండిపోయాయని గ్రామాలలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేని యెడల రాబోవు రోజులలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు దుర్గం ఏసు, లింగాడపు యాకయ్య, చుంచు వెంకన్న, మైదం పవన్, సుంచు శ్రావణ్, కొమ్ము భాస్కర్, లలిత, సుమలత, సూరమ్మ, బిర్రు లక్ష్మణ్, శివ, యాకమ్మ, వల్లం దాస్ జాన్సన్, తేళ్లసంజీవ లచ్చిరాం, ప్రభాకర్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులను కాపాడుకుంటాం...

ఇనుగుర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరుకోవడంతో వారికి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనవత్ రాధ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి న్యాయపరమైన డిమాండ్లను నెరవేరుస్తామన్నారు. కరోనా కష్టకాలంలో కూడా వారితో పని చేయించుకుని తగిన జీతభత్యాలు ఇవ్వకుండా వారిని రోడ్డు మీద పడేలా చేసిన నీచమైన చరిత్ర ఈ టీఆర్ఎస్ ప్రభుత్వానిది అని ఆమె ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన కార్మికులకు అండగా ఉండి పోరాటం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ , కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబురావు, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ చందు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు దేవరపల్లి వెంకన్న, చిన్ననాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్ , యూత్ నాయకులు కొట్టం రాము, గండు అజయ్, చిన్న ముప్పారం నాయకులు కామినేని సురేష్, కాలేరు శివాజీ, పిట్టల నరేష్, నరసింహ రాజు, జగన్, హరికృష్ణ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఉద్యోగుల వంట వార్పు..

బచ్చన్నపేట : సమస్యల సాధనలో భాగంగా సమ్మె చేస్తున్న జీపీ ఉద్యోగుల శిబిరం వద్ద ఆదివారం మండల కేంద్రంలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు.కొడవటూర్ సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి, నారాయణపురం పంచాయతీ సెక్రెటరీ దేవి ప్రసాద్‌ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా అందరూ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, బీఎస్పీ మండల నేతలు నాగిళ్ల కిష్టయ్య, కన్వీనర్ టేకులపల్లి రవి, గడిపే ప్రకాష్‌లు సమ్మెకు సంఘీభావం తెలిపారు. జేఏసీ నాయకుడు శ్రీనివాస్, కారోబార్లు ప్రభాకర్, రాజు, నాగయ్య, బాబుగౌడ్,శ్రీనివాస్,చంద్రశేఖర్, నరసయ్య, లలిత, అంజి, లచ్చమ్మ, అశోక్, దయాకర్, కృష్ణయ్య, దేవయ్య, కర్ణాకర్ వెంకటేష్ పాల్గొన్నారు.

పంచాయతీ వర్కర్స్ డిమాండ్లు పరిష్కరించాలి

బయ్యారం : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది 11 వ రోజు సమ్మెకు మద్దతుగా ఆదివారం ఇల్లందు నియోజకవర్గ పిసిసి కార్యదర్శి భూక్యా మంగీలాల్ నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కిషన్ సెల్, ఎంపీటీసీ గట్టయ్య, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్టి సెల్ కమిటీ కార్యదర్శి లాలు నాయక్, మహబూబాబాద్ ఎస్టీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శి బానోతు రాము నాయక్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను, డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం కావున వారి న్యాయమైన డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టే విధంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డికి చెప్పి తన వంతు కృషి చేస్తానని కనీస జీతం 22000/- లేదా పే స్కేల్ చేసి కార్మికుల్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, లతీఫ్, ఆదిశేషులు, అశోక్, వెంకన్న, చంద్రకళ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.